శతకంతో చెలరేగిన హర్మన్‌ప్రీత్..

వన్డే సిరీస్ విజేతను నిర్ణయించే మూడో వన్డేలో హర్మన్‌ప్రీత్ కౌర్ (102) సూపర్ సెంచరీతో చెలరేగింది. కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన హర్మన్ జట్టుకు మూడొందల పరుగుల భారీ స్కోర్ అందించింది. టాస్ గెలిచిన భారత్‌కు ఓపెనర్ స్మృతి మంధాన(45) మెరుపు ఆరంభాన్ని ఇచ్చింది. ఆ తర్వాత మిడిలార్డర్ బ్యాటర్లు హర్లీన్ డియోల్ (45) జెమీమా రోడ్రిగ్స్(50)లు ఇంగ్లండ్ బౌలర్ల భరతం పట్టారు. ఈ ముగ్గురు షాన్‌దార్ ఇన్నింగ్స్ ఆడడంతో టీమిండియా నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 318 రన్స్ చేసింది. మూడో వన్డేలో భారత మహిళల జట్టు భారీ స్కోర్ కొట్టింది. రివర్‌సైడ్ గ్రౌండ్‌లో ఓపెనర్ స్మృతి మంధాన(45) తనదైన స్టయిల్లో ఇంగ్లండ్ బౌలర్లకు దడ పుట్టిస్తూ బౌండరీలతో విరుచుకుపడింది. ప్రతీకా రావల్(26)తో కలిసి శుభారంభమిచ్చింది. ఇద్దరూ పోటాపోటీగా బౌండరీలతో ఇంగ్లండ్ బౌలర్లను ఒత్తిడిలో పడేశారు. ఈ జోడీ అర్ధ శతక భాగస్వామ్యంతో భారీ స్కోర్‌కు బాటలు వేసింది. తొలి వికెట్‌కు 64 రన్స్ జోడించిన ఈ ద్వయాన్ని చార్లీ డీన్ విడదీసింది.

నిజామాబాద్
బుధవారం
23.07.2025

సంపుటి : 15 సంచిక: 311
పేజీలు: 7 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

నాపై రాజకీయ కుట్ర జరుగుతుంది

ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

చట్టం ఆర్మూర్: నాపై రాజకీయ కుట్ర జరుగుతుంది అన్న ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి. మంగళవారం రోజు ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, కొందరు నాపై లేనిపోని ఆరోపణలు చేస్తూ నాపైన రాజకీయ కుట్ర పన్నుతున్నారని, ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా నేను ప్రజలకొరకు, నియోజకవర్గ అభివృద్ధి కోరకు పనిచేస్తున్నా అన్నారు. ఈ మధ్యన పట్టణ ప్రజలను రెచ్చగొడుతున్నారని కొందరూ రాజకీయ నాయకులు, గతంలో 10శాతం భూమిలో వివిధ కుల సంఘాలకు గల భూమిలో బోర్డులు పెట్టమని చెప్పలేదు అని అన్నారు. నూతన భూములకు మాత్రమే బోర్డ్ పెట్టమని చెప్పినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే గా ఒక్క అవినీతి చేయను అని అన్నారు. కేవలం స్థానిక ఎన్నికల కోసం మాత్రమే లేని పోని అపోహలు సృష్టించి గందరగోళం చేస్తున్నారు అని అన్నారు. ఇటీవల వేసిన వెంచర్లలో మాత్రం 10శాతం భూమిని మున్సిపల్ కు ఇవ్వాలిసిందే అని తెలిపారు. ఆర్మూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం మొరం ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది అన్నారు. అతి త్వరలోనే సీఎం పర్యటన నియోజకవర్గంలో ఉంటుంది అని సీఎం పర్యటనతో నియోజకవర్గానికి ఎక్కువ మొత్తంలో లబ్ది చేకూరుతుంది అని అన్నారు. పింఛన్లు, రేషన్ కార్డులు నిరంతరం ప్రక్రియ అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు గెలవడం ఖాయం అని, ఎంపీ ఆధ్వర్యంలో జడ్పీ చైర్మన్ కూడా గెలుస్తాం అని ఎమ్మెల్యే అన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు గోవింద్ పెట్ ఎంపీటీసీ రాజు, మాజీ జడ్పీటీసీ సందన్న, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, కలిగోట గంగాధర్, జగిర్దార్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 15 నాటికీ భూసమస్యలు పరిష్కరించాలి

- ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

చట్టం, నిర్మల్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడం ద్వారా రాష్ట్ర ప్రజల భూసమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదేనని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాదులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఇప్పటికే మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూసదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు. రెవెన్యూ సదస్సులను వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, ఆగస్టు 15 నాటికి వీలైనన్ని సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఎలాంటి ఇబ్బంది కలగకూడదని స్పష్టం చేశారు. ధరల నియంత్రణ కమిటీలు చురుగ్గా పనిచేసేలా చూడాలని, ఇసుక, స్టీల్, సిమెంట్ సరఫరాలో ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులెవరికి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అన్నారు. యూరియా ఇతర ఎరువుల కొరత రాకుండా చూడాలని తెలిపారు. లబ్ధిదారుల జాబితాతో సంబంధం లేకుండా నిరుపేదలైతే ఇల్లు కేటాయించాలని మంత్రి ఆదేశించారు. అనంతరం అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమాన్ని త్వరితగతిన ముగించాలని అన్నారు. నిర్దేశించిన మొక్కల ను ఖచ్చితంగా నాటాలని అన్నారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం మహిళలకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మాహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణ విజయవంతంగా కొనసాగుతుందని, ఇప్పటివరకు 200 కోట్ల మంది మహిళలు ప్రయాణించిన సందర్భంగా 97 డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టానున్నామని తెలిపారు. ప్రభుత్వ హాస్టళ్లలో నాణ్యమైన ఆహార పంపిణీ, వారంలో ఒకరోజు అధికారులు బస చేయాలని సూచించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమీక్షిస్తూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి గ్రౌండింగ్ చేపట్టిన వారు, ఇంటి నిర్మాణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు తప్పవు

- దరఖాస్తుల తిరస్కారానికి సరైన కారణాలు చూపాలి
- ఆగస్టు 15 నాటికి వీలైనన్ని భూసమస్యలుపరిష్కరించాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏసమస్య రాకూడదు
- లబ్దిదారులకు దగ్గరలోని ఉచిత ఇసుక ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో
- రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

చట్టం, హనుమకొండ ప్రతినిధి : తెలంగాణ ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపుదిద్దుకున్న భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదేనని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం నాడు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సచివాలయంలో చీఫ్ సెక్రటరీ కార్యాలయం నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావుతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అద్భుతమైన భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే దాని ఫలితాలు సామాన్యులకు అందుతాయని అన్నారు. మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి సామాన్యులను ముఖ్యంగా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారనే సమాచారం ఉందని ఇది పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో 8.65లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇందులో ప్రధానంగా సాదాబైనామా, సర్వేనెంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్ , అసైన్డ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెషన్ కు సంబంధించి సుమారు 6 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని ఐదు విభాగాలుగా విభజించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన జరిపి ఆగస్టు 15వ తేదీలోగా వీలైనన్ని సమస్యలను పరిష్కరించాలన్నారు. సాదాబైనామాల అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పుకోసం వేచిచూడకుండా దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం కోసం సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాల్లోని అసైన్డ్‌ల్యాండ్, లబ్దిదారుల వివరాలను ఈ నెల 30వ తేదీ లోగా ప్రభుత్వానికి పంపించాలని కలెక్టర్లకు సూచించారు. దరఖాస్తుల సంఖ్యను తగ్గించుకోవడానికి ఇష్టం వచ్చిన రీతిలో తిరస్కరించకూడదని, తిరస్కారానికి గల కారణాలను లిఖిత పూర్వకంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈనెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జీపీ వోలకు, జె ఎన్ టి యు ఆధ్వర్యంలో లైసెన్స్ డ్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహిస్తున్నామని ఇందుకు అవసరమైన ఏర్పాట్లను చేసుకొని పకడ్బందీగాపరీక్ష నిర్వహించాలన్నారు.

ఇంటి నిర్మాణంలో పేదవాడికి ఏ సమస్య రాకూడదు

పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ధరలు, చెల్లింపులు, ఇసుక, సిమ్మెంట్, స్టీల్ విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏ సమస్య రాకుండా చూడాలని అలాగే ధరల నియంత్రణ కమిటీ చురుగ్గా పనిచేసేలా కలెక్టర్లు నిత్యం పర్యవేక్షించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని , ఇది సరైన విధంగా లబ్దిదారులకు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్దిదారులపై రవాణా భారం అధికంగా పడకుండా వీలైనంత దగ్గరలో ఇసుక అందేవిధంగా చూడాలన్నారు. బేస్‌మెంట్ నిర్మాణం కోసం అక్కడక్కడ అందుబాటులో ఉన్న మట్టిని తీసుకెళ్తున్న లబ్దిదారులపై పోలీసులు కేసులు నమోదుచేయడం సరైన చర్య కాదని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కలెక్టర్లు, సి. పి, ఎస్పీలు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్1, ఎల్2, ఎల్3 జాబితాలతో సంబంధం లేకుండా నిరుపేదలైతే ఇల్లు కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నాకూడా ప్రతి సోమవారం చెల్లింపులు జరుపుతున్నామని అయితే సాంకేతిక సమస్యలతో కొంతమంది లబ్దిదారుల ఖాతాలో డబ్బులు జమ కావడం లేదని ఇటువంటి సమస్యలను ముందుగానే గుర్తించి లబ్దిదారునికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. 2 బిహెచ్‌కే ఇండ్లకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అర్హులైనలబ్దిదారులకు కేటాయించాలన్నారు. ఈసందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించు కోవాలని మంత్రులు స్పష్టం చేశారు.

సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం సరఫరా...

ముఖ్యమంత్రి ఆదేశాల కనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా రేపటికి 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రగతి సాధించాలి

వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ స్నేహా శబరిష్, జి డబ్ల్యు ఎం సి కమిషనర్ చాహత్ బాచ్ పాయ్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డిఆర్ఓ మేన శ్రీను, డీఎంహెచ్వో అప్పయ్య, డీఈఓ వాసంతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కేటీఆర్ తో బైంసా ఏఎంసీ మాజీ చైర్మన్ పిప్పెరవార్ కృష్ణ భేటీ

చట్టం, భైంసా : సంవత్సరన్నర కాలంగా అంతంత మాత్రంగానే రాజకీయ కార్యకలాపాలు నిర్వహిస్తూ వస్తున్న బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పిప్పెరవార్ కృష్ణ మంగళవారం బీఆర్ఎస్ అధినేత కేబీఆర్ తో కీలక బేటి జరిపారు. పార్టీ ముధోల్ నియోజక వర్గ సమన్వయ కమిటీ ప్రతినిధి డా. కిరణ్ కోమ్రేవార్ సారథ్యంలో కుంటాల, కుభీర్, బాసర మండలాల పార్టీ అధ్యక్షులు పడకంటి దత్తు, ఎన్నిల అనిల్ కుమార్, గంగా శ్యామ్ లతో కలిసి పిప్పెరవార్ కృష్ణ మధ్యాహ్నం వేళలో కేటీఆర్ ను కలిసారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత కేటీఆర్ ముధోల్ నియోజక వర్గ సమన్వయ కమిటీ ప్రతినిధితో పాటు మూడు మండలాల పార్టీ అధ్యక్షులు, నియోజక వర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన పార్టీ ప్రతినిధులతో ప్ర త్యేకంగా మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సత్తా చాటేందుకు, పార్టీకి నియోజక వర్గ పరిధిలో పూర్వ వైభవం తీసుకవచ్చేందుకు గాను ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. పార్టీ పటిష్టతకు అనుసరించాల్సిన పలు అంశాలపై దిశ నిర్దేశం చేసారు. త్వరలోనే నియోజక వర్గాల వారీగా పార్టీ విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహించనున్నట్లుగా వెల్లడించారు. అప్పటి వరకు పార్టీ శ్రేణులన్నింటిని ఏకతాటిపైకి తీసుకవచ్చి బీఆర్ఎస్ ను పూర్తి స్థాయిలో బలోపేతం చేయాలని పేర్కొన్నారు.

చర్చనీయాంశంగా పిప్పెరవార్ కృష్ణ భేటీ

స్థానిక సంస్థల ఎన్నికల వాతవరణం జోరందుకుంటున్న వేళ పిప్పెరవార్ కృష్ణ పార్టీ అధినేతతో బేటి అవ్వడం ముధోల్ నియోజక వర్గ పరిధిలో తీవ్ర చర్చకు దారితీసింది. ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ప్రధాన అనుచరుడిగానున్న పిప్పెర్వార్ కృష్ణ గత కొంతకాలంగా రాజకీయ కార్యకలాపాలు నామమాత్రంగా నిర్వహిస్తున్నాడు. మారిన రాజకీయ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరినప్పటికి పిప్పెరవార్ కృష్ణ మాత్రం పార్టీని వీడకుండా అలానే కొనసాగాడు . అయితే ఇటీవల ముదోల్ కేంద్రములో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ ప్రధాన నాయకుడు జోగు రామన్న సంబంధిత కార్యక్రమంలో పిప్పెరవార్ కృష్ణతో ప్రత్యేకంగా మాట్లాడారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూ చించారు. దీనికి తోడు ఇటీవల కేటీఆర్ సైతం ఆయనతో ఫోన్ లో మాట్లాడి ఒకసారి హైదరాబాద్ కు వచ్చి కలిసి వెళ్లాలని సూచించారు. దీంతో మంగళవారం పార్టీ ముథోల్ నియోజక వర్గ సమన్వయ కమిటీ ప్రతినిధి డా. కిరణ్ కొమ్రేవార్ సారథ్యంలో పిప్పెరవార్ కృష్ణ కేటీఆర్ తో బేటీ అయినట్లుగా తెలిసింది. ఈ సందర్భంగా తానూర్ జడ్పీటీసీ పార్టీ అభ్యర్థిత్వంపై సైతం జరిగినట్లుగా సమాచారం. అక్కడి నుంచి పోటీకి దిగాలని ఆసక్తితోనున్న పిప్పెరవార్ కృష్ణకు సానుకూల స్పందన లభించినట్లుగా తెలిసింది.

బోనం ఎత్తిన పద్మక్క

తన్నీరు హరీష్ రావు, కొత్తపల్లి ప్రభాకర్ రావు హాజరు

చట్టం రామాయంపేట : మెదక్ జిల్లా చేగుంటలో శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహంకాళి అమ్మవారిని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త. ప్రభాకర్ రెడ్డి, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు ఎం పద్మ దేవేందర్ రెడ్డి తదితరులు..అనంతరం డిష్ రాజు ఏర్పాటు చేసిన అమ్మవారి ఫలహారం బండి, రథోత్సవం ఊరేగింపులో పాల్గొన్నారు. వందలాది మంది భక్తుల మధ్య కొనసాగిన ఈ ఊరేగింపు కనుల పండువగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో శంకరంపేట్ ఆర్ మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి. రాజు, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల. మల్లికార్జున్ గౌడ్, న్యాయవాది జీవన్ రావు, మండల తాజా మాజీ సర్పంచ్ లు పూలపల్లి యాదగిరి యాదవ్, దయానంద్ యాదవ్, చిలుక నాగరాజు మండల నాయకులు యేమ చంద్రం, గొండ స్వామి దుర్గపతి, వెంకట్ రెడ్డి, ఇమ్మడి నరేష్ పోతారాజు రాజు, ధర్మా రెడ్డి, నర్సింగ్ రావు, దేవానంద్, ప్రవీణ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

దొడ్డు బియ్యాన్ని పాలిష్ చేసి సన్న బియ్యం పంపిణీ

- మాజీ మంత్రి హరీశ్ రావు



చట్టం సిద్దిపేట ప్రతినిధి : రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంలో 40 నుంచి 50శాతం నూకలు ఉంటున్నాయని, దొడ్డు బియ్యాన్ని పాలిష్ చేసి సన్న బియ్యంగా పంపిణీ చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఈ మేరకు సిద్దిపేట జిల్లాలో ప్రజల నుంచి పెద్ద మొత్తంలో ఫిర్యాదులు వస్తున్నాయని స్పష్టం చేసారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు సత్వర పరిష్కారం చూపించాలని, ఇచ్చిన మాట ప్రకారం, మంచి మంచి సన్న బియ్యాన్ని పంపిణీ చేయాలని డిమాండ్ చేసారు. మంగళవారం సిద్దిపేట కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకేసారి పంపిణీ చేసిన 3నెలల కోటా సన్న బియ్యంలో నాణ్యత లోపించడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రేషన్లు కార్డుల పంపిణీ కార్యక్రమం అనేది నిరంతర ప్రక్రియ అని, ఏ ప్రభుత్వం ఉన్నా కొత్త కార్డులు ఇస్తూ ఉంటారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 6,47,479 రేషన్ కార్డులు మంజూరు చేసిందని గుర్తు చేసారు. గతంలో కార్డు మీద నాలుగు కేజీల బియ్యం ఇస్తే, బిఆర్ఎస్ ఆరు కేజీల బియ్యం కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి ఇచ్చిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో సన్న బియ్యం అందించి, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ అన్నారు. కొత్తగా రేషన్ కార్డులు పొందిన వారికి కూడా ఈనెల నుంచే సన్న బియ్యం కోటా అందించాలని డిమాండ్ చేసారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

చట్టం ఇందూరు : ఇందూరు అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ ఈరోజు కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామివారిని ప్రత్యేక ద్వారం ద్వారా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు వేద పండితులు ఘనస్వాగతం పలికి శాలువాతో సత్కరించి ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో తిరుమల పుణ్యక్షేత్రం మరింత అభివృద్ధి చెందనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. లక్షల సంఖ్యలో వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ నుంచి ప్రజాప్రతినిధులు సిఫార్సు చేసిన లేఖలకు ప్రత్యేక దర్శనం, వసతి గృహం కల్పిస్తున్న టీటీడీ బోర్డుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

రైతులకు వర్షా లు, కాంగ్రెస్ హామీల నెరవేర్పు కోసం ప్రార్థన

ఏడుకొండల వెంకన్నస్వామివారి ఆశీర్వాదంతో తెలుగు రాష్ట్రాల ప్రజలతో పాటు దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ధన్‌పాల్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి మరింత మనోబలాన్ని ప్రసాదించాలని, ముఖ్యంగా రైతులకు సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని తాను ప్రార్థించినట్లు చెప్పారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి మంచి బుద్ధిని ప్రసాదించాలని వేడుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంచాల జ్ఞానేందర్, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు ధన్‌పాల్ శ్రీనివాస్, కొంజేర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా బోనాల సంబరాలు

చట్టం ఆర్మూర్: ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనజ, ఆధ్వర్యంలో మంగళవారం రోజు దాదాపు 500 మంది విద్యార్థినిలతో ఆషాఢమాసం బోనాల పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పోతురాజు, అమ్మవారి, వేషాధారణలో విద్యార్థులు ధరించి ఉపాధ్యాయులు, విద్యార్థులు, బోనాలు ఎత్తుకొని డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా నృత్యాలు చేస్తూ పాఠశాల నుండి పాత బస్టాండ్, గోల్ బంగ్లా మీదుగా ముత్యాలమ్మ గుడికి చేరుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, మొక్కులు చెల్లించుకుని అమ్మవారికి బోనాలు సమర్పించి తిరిగి పాఠశాలకు చేరుకున్నారు. విద్యార్థుల వేషాధారణ, నృత్యాలు పట్టణ ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముజిబుద్దీన్, పిడి గోపిరెడ్డి, సత్య, సంగీత, రాంచరణ్, సరస్వతి, పద్మావతి, శ్రీలత, స్వర్ణ, రమేశ్వరి, కృష్ణవేణి, రఘు, కవిత, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

నూతన ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి బీజం

చట్టం ఆర్మూర్: ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఆర్డీవో, ఏసిపి, తహశీల్దార్ కార్యాలయాలలో నూతన ప్రభుత్వ కార్యాలయాల సముదాయాల కోసం స్థల పరిశీలన చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి. పట్టణ కేంద్రంలో మంగళవారం రోజు అధికారులతో కలసి నూతన ప్రభుత్వ కార్యాలయాల సముదాయాల కోసం ప్రస్తుతం ఉన్న తహశీల్దార్ కార్యాలయం చుట్టూ పక్కల భూమి, ఆర్డీవో కార్యాలయం దగ్గర గలా భూమిని అధికారులతో పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజగౌడ్, ఏసీపీ వెంకటేశ్వర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజు, డిప్యూటీ తహశీల్దార్ సుజాత, బీజేపీ నాయకులు గోవింద్ పెట్ ఎంపీటీసీ రాజు, మాజీ జడ్పీటీసీ సందన్న, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, కలిగోట గంగాధర్, జగిర్దార్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లా రామాలయంలో కన్నుల పండుగగా దాశరథి శతజయంతి మహోత్సవం

చట్టం నిజామాబాద్ : మహాకవి డాక్టర్ దాశరథి కృష్ణమాచార్య శతజయంతి మహోత్సవ వేడుకలు నిజామాబాద్‌లోని ఖిల్లా రామ మందిరం ప్రాంగణంలో గల శ్రీ రఘునాథ ఆలయంలోని దాశరథిని బంధించిన గదిలో ఘనంగా నిర్వహించారు. శ్రీ రఘునాథ ఆలయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ట్రస్ట్ కార్యదర్శి ఎం మారయ్య గౌడ్ సభా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జైలు సూపరింటెండెంట్ సిహెచ్ దశరథం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నిర్వహణ కమిటీ, ఆలయ గౌరవ అధ్యక్షులు ముక్కా దేవేందర్ గుప్తా మాట్లాడుతూ జిల్లా జైలులోని శ్రీ రఘునాథ ఆలయాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈనాటి కార్యక్రమంలో ఇతిహాస సంకలన సమితి అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు సిహెచ్ మోహన్దాస్, కందకుర్తి ఆనంద్, దావుల వివేకానంద్, మోహన్ వైద్య, స్వామినాథ్, డాక్టర్ మరిపల్లి భూపతి తదితరులు పాల్గొని దాశరథి గురించి, వారి రచనల సారాంశాన్ని తెలియజేశారు. జాతీయ యువజన అవార్డు గ్రహీత రాకేష్ వైద్య తమ వేణు గానంతో సభికులను పులకరింపజేయగా, సిరిప లింగం తన చక్కని గళంతో దాశరథి గేయం, సినిమా పాటలు పాడి అందరినీ ఆనందంలో ముంచెత్తారు. దాశరథి హాలును స్మారక చిహ్నంగా రూపొందించాలని జే. చంద్రశేఖర్ శర్మ విజ్ఞప్తి చేశారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు తాటి వీరేశం, చల్లగంగాధర్, పడిగల నాగనాథ్, రేగుంట శంకర్, ఆర్. సంతోష్ కుమార్, ఆహ్వానితులు బొంపెల్లి రాజు, సభ్యులు పోశెట్టి, ఎల్లయ్య తదితరులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కవులు, కళాకారులు, రచయితలకు ఘనంగా సన్మానం చేసి, జాతీయగీతంతో కార్యక్రమాన్ని ముగించారు. అనంతరం శ్రీ రఘునాథ ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు

బంజారా సంఘం అధ్యక్షుడిని సన్మానించిన ఎమ్మెల్యే మదన్మోహన్

చట్టం, ఎల్లారెడ్డి : ఇటీవల ఎల్లారెడ్డి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కోల రాములు నాయక్ ను మంగళవారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు హైదరాబాద్‌లోనీ ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా ఆధ్వర్యంలో బంజారా సంఘం నాయకులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. అనంతరం నూతన అధ్యక్షుడు కోల రాములు నాయక్ కు ఎమ్మెల్యే మదన్మోహన్ శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బంజారా సంఘం నాయకులు మాట్లాడుతూ, గత పాలకుల సమయంలో తమ వర్గాన్ని పట్టించుకోలేదని, ప్రస్తుతం బంజారా కమిటీ హాలు మరియు ఫంక్షన్ హాల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మదన్ మోహన్, తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సర్దార్ నాయక్, ఉపాధ్యక్షులు లాల్ సింగ్, పూల్ సింగ్, పుల్యా నాయక్, బంజారా యూత్ అధ్యక్షులు గణేష్, నాయకులు చందర్, ధన్ సింగ్, అంబ్రియ తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్, ఫార్మసీ అడ్మిషన్లలో ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చట్ట విరుద్ధం

చట్టం రామాయంపేట : ఓయూ ఆర్ట్స్ కాలేజీ వేదికగా మాల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఇందులో మాల స్టూడెంట్ జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్ రావు మాట్లాడుతూ - టీజీ ఈఏపిసెట్ (20.02.2025) నోటిఫికేషన్ మరియు ఓయూ పీహెచ్డీ అడ్మిషన్ల నోటిఫికేషన్లు ఎస్సీ వర్గీకరణ చట్టం అమలుకు ముందే వచ్చినవని, అయినప్పటికీ ఈఏపిసెట్ అడ్మిషన్లలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చట్ట విరుద్ధంగా ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ మాల విద్యార్థులను నష్టపరిచిందని, ఇది కక్షపూరిత చర్య అని విమర్శించారు. జీవో 99 రెండు నెలల తర్వాత తీసుకొచ్చిన ప్రభుత్వం, ముందే విడుదలైన నోటిఫికేషన్లకు ఈ వర్గీకరణను ఎలా వర్తింపజేస్తుందో వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపులో ఎస్సీ 1కి 394, ఎస్సీ 2కి 7,842, ఎస్సీ 3కి 4,847 సీట్లు ఇచ్చిన తీరు మాలలపై ప్రభుత్వానికి ఉన్న వైషమ్యాన్ని స్పష్టం చేస్తుందని అన్నారు. మాలలకు ఉన్నత విద్యను అందకుండా కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాలలపై జరుగుతున్న అన్యాయంపై మౌనం వహిస్తున్న మేధావులు, విద్యావంతులు, ఉద్యోగులు స్పందించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాలల వ్యతిరేక విధానాలు కొనసాగిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. "రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అంతం - మాలల పంతం" అనే నినాదంతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు.

బోధ్‌గయా ఆలయంపై బౌద్ధులకు పూర్తి నియంత్రణ కావాలి: నిజామాబాద్‌లో మహాధర్నా

చట్టం నిజామాబాద్ : బోధ్‌గయాలోని మహాబోధి మహావిహార్‌ను పూర్తిగా బౌద్ధుల నియంత్రణలోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ, దేశవ్యాప్తంగా చేపట్టిన శాంతియుత ఉద్యమంలో భాగంగా నిజామాబాద్ జిల్లా బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం మహాధర్నా నిర్వహించారు. బోధ్‌గయా ప్రపంచానికి బుద్ధుడు జ్ఞానోదయం పొందిన పవిత్ర ధమ్మభూమి అయినప్పటికీ, అక్కడి బౌద్ధులు పరాయివారిలా ఉండాల్సి వస్తోందని, ఇది సనాతన ధర్మానికి, భారత రాజ్యాంగానికి, బౌద్ధ ధమ్మానికి పూర్తి విరుద్ధమని వక్తలు పేర్కొన్నారు. ఈ ఉద్యమంలో భాగంగా, పూజ్య భిక్షు భంతే బుద్ధఘోష్ ఆధ్వర్యంలో, జూలై 21 నుంచి 10 రోజుల పాటు శ్రామణేర్ శిబిరం శాంతియుత ధర్నా ప్రదర్శనలు జరుగుతున్నాయని తెలిపారు. బీహార్ ప్రభుత్వం రూపొందించిన బోధ్‌గయా టెంపుల్స్ యాక్ట్ 1949 ప్రకారం, మహాబోధి మందిరాన్ని నిర్వహించే ట్రస్టు బోర్డులో బౌద్ధులు మెజారిటీలో ఉండకూడదనే నిబంధన ఉందని, ఇది ప్రపంచ బౌద్ధ సంస్కృతి కేంద్రమైన ఈ స్థలంపై బౌద్ధులకు పూర్తి హక్కు లేకుండా చేస్తోందని, ఇది ఒక విధమైన ధార్మిక అన్యాయంగా నిలుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేయడం కేవలం చట్ట విరోధం కాదని, ఇది బౌద్ధుల ఆత్మగౌరవాన్ని, హక్కులను తిరిగి పొందే పోరాటమని వక్తలు ఉద్ఘాటించారు. బుద్ధుడు సమానత్వాన్ని బోధించినప్పటికీ, బోధ్‌గయాలో బౌద్ధులే అన్యాయంగా అణచివేయబడ్డారని అన్నారు. వేలాది సంవత్సరాల నుంచి బౌద్ధ ధమ్మానికి జీవం లాంటి స్థలాన్ని బౌద్ధులు నడిపించలేకపోవడం ఒక జాతిగా తమ హక్కుల కోసం పోరాడాల్సిన పరిస్థితి ఎంత బాధాకరమని పేర్కొన్నారు. ఇది కేవలం శిబిరం కాదని, ధమ్మ రక్షణ యాత్ర అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు కంబ్లె దేవిదాస్, ప్రధాన కార్యదర్శి దయానంద సోలంకి, కోశాధికారి సంజయ్ గంగానే, ఉపాధ్యక్షులు వాగ్మారే అంతేశ్వర్, అశోక్ భగ్యవాన్, గౌతమ్ కంబ్లెతో పాటు బౌద్ధ మతస్తుల పెద్దలు పాల్గొన్నారు.

జిల్లా అటవీ ప్రాంత ప్రజలందరికీ మెరుగైన వసతులు కల్పించాలి

▶ **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వెల్లడి**

చట్టం, నిర్మల్ ప్రతినిధి : జిల్లాలోని అటవీ ప్రాంత ప్రజలందరికీ మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో జిల్లా స్థాయి అటవీ కమిటీ (డి ఎల్ సి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అటవీ, గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా, మౌలిక సదుపాయాలను కల్పించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులు, ప్రాజెక్టులకు అటవీ శాఖ అధికారులు సహకరించాలని చెప్పారు. మెరుగైన వసతుల కల్పన ద్వారా అటవీ ప్రాంత ప్రజల అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. మెరుగైన రోడ్డు, రవాణా సౌకర్యాలు కల్పించడం ద్వారా జిల్లా కేంద్రానికి, మండలానికి కనెక్టివిటీ పెరుగుతుందని పేర్కొన్నారు. అటవీ ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపట్టే ముందు సంబంధిత శాఖల అధికారులు పరివేష్ పోర్టల్ లో అనుమతులు తీసుకోవాలన్నారు. అలాగే కడెం మండలం మైసంపేట్ పునరావాస గ్రామ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి మనీ ప్యాకేజీ, అటవీ హక్కుల చట్టం కింద సాగుభూములు అందించే ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. పునరావాస గ్రామాన్ని అన్ని అంశాల్లో అభివృద్ధి చేసేందుకు పటిష్ట చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డి ఎఫ్ ఓ నాగిని భాను, ఆర్డీఓ రత్నకళ్యాణి, రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బిజెపితోనే గ్రామ స్వరాజ్యం సాకారం

▶ **బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి**

చట్టం ముస్తాబాద్ : భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ గారి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల మండల కార్యశాల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం స్వయం పాలనతో స్వయం సమృద్ధి సాధిస్తేనే అసలైన స్వరాజ్యం సాకారమవుతుందని జాతిపిత మహాత్మా గాంధీ నమ్మారు. పల్లె సీమలే దేశానికి పట్టుగొమ్మలు అని అభివర్ణించారు. రాష్ట్రంలోని గ్రామాల్లో గాంధీ ఆశయాలకు పూర్తి భిన్నమైన పరిస్థితి. స్వయం పాలనకు తూట్లు పొడిచారు. స్వయం సమృద్ధి స్ఫూర్తిని దూరం పెట్టారు. మహాత్మా గాంధీ ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నీరుగారుస్తోంది. గ్రామాభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ వైఖరి కాంగ్రెస్ కు భిన్నంగా ఏమీ లేదు. తెలంగాణ ఏర్పడ్డాక అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసేందుకే ప్రయత్నించింది. గ్రామసభలు నిర్వహించకుండా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఎమ్మెల్యే సిఫార్సుల ద్వారా సంక్షేమ పథకాల లబ్దిదారులను ఎంపిక చేసింది. ఫలితంగా రేషన్ కార్డు నుంచి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద అందే ఇల్లు వరకు అర్హతలున్న ఎంతోమంది నష్టపోయారు. 14వ, 15వ ఆర్థిక సంఘం నిధులను సక్రమంగా ఉపయోగించలేదు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి అని నమ్మి. గ్రామాలు స్వయం సమృద్ధి సాధించేందుకు అనేక చర్యలు చేపట్టారు. కేంద్రంలో మన పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 14వ ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామాలకే ఇచ్చే ఏర్పాటు చేశారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు గ్రామ పంచాయతీతో పాటు మండల, జిల్లా పంచాయతీలకు కూడా నిధులు కేటాయించి వాటిని బలోపేతం చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను పెంచడమే కాదు, ఈ నిధుల ద్వారా గ్రామాల్లో సంపద సృష్టికి ప్రత్యేక మార్గదర్శకాలు ఇచ్చారు. గ్రామాలలో మరుగుదొడ్లు, స్మశాన వాటికలు, రైతు వేదికలు, హరితహారం కింద మొక్కలు నాటడం వంటి అనేక కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే అమలవుతున్నాయి. మంచినీటి సరఫరా కోసం జల్ జీవన్ మిషన్ కింద గ్రామాలకు కేంద్ర ప్రభుత్వమే నిధులు కేటాయించింది. ప్రధానమంత్రి సడక్ యోజన కింద ప్రతి గ్రామంలో పక్కా రోడ్ల నిర్మాణం కోసం నిధులు కేటాయించింది. రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో ప్రతి సంవత్సరం భూవిస్తీర్ణంతో సంబంధం లేకుండా ప్రతి రైతు కుటుంబానికి రూ.6000 ఇస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తుల ఎంఎస్పీని రెండింతలు పెంచింది. వడ్లు, పత్తి వంటి పంటలను పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోంది. గ్రామాభివృద్ధి విషయంలో మహాత్మా గాంధీ ఆశయాలు నెరవేరాలన్నా.. మోదీ సంకల్పం సాకారం కావాలన్నా.. అంకితభావం ఉన్న నాయకుడు ఉండాలి. చిత్తశుద్ధితో పనిచేయగలగాలి. ఈ లక్షణాలు ఉన్న వారినే ఎంపిక చేసి బిజెపి బలపరుస్తోంది. బిజెపి బలపర్చిన అభ్యర్థులను గెలిపించి, మీ గ్రామం అభివృద్ధికి తోడ్పాటు అందించండి. తెలంగాణ అభివృద్ధికి మోదీ ప్రభుత్వం సహకారం రూ.12 లక్షల కోట్లు ఉజ్వల యోజన కింద 12 లక్షల మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు కేటాయించారు ఆవాస్ యోజన కింద 2.50 లక్షల పేదలకు ఇండ్లు కేటాయింపు. ప్రతి నెలా ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున 2 కోట్ల పేదలకు ఉచిత బియ్యం.ఉపాధి హామీ పథకం కింద 56 లక్షల మందికి దినసరి వేతనం. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా 80 లక్షల నిరుద్యోగులకు ఉద్యోగాలు. 31 లక్షల రైతులకు ఏటా రూ.6000 చొప్పున కిసాన్ సమ్మాన్ నిధి.ఆయుష్మాన్ భారత్ కింద ఏడాదికి ఒక కుటుంబానికి రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం, 83 లక్షల మందికి ప్రయోజనం. 75 లక్షల ముద్రా రుణాలు, మొత్తం రూ.70వేల కోట్ల రుణం. పీఎం స్వనిధి కింద 4 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు, మొత్తం రూ.1200 కోట్ల రుణం.రూ.6300 కోట్లతో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్ధరణ.NTPC పవర్ ప్లాంటుతో తీరిన విద్యుత్ కొరత. MSPకి ధాన్యం, పత్తి సేకరణకు రూ.3 లక్షల కోట్లు.నిజామాబాద్లో పసుపు బోర్డు ప్రారంభం. చేనేత కార్మికుల కోసం రూ.1500 కోట్లతో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్.స్వచ్ఛ భారత్ కింద 31 లక్షల మరుగుదొడ్లు నిర్మాణం. బీబీనగర్ లో ప్రతిష్టాత్మక ఎయిమ్స్ ఆసుపత్రి. సమ్మక సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ప్రారంభం. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేస్తాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి, గ్రామస్థాయి వార్డ్ మెంబర్ నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ అభ్యర్థులే గెలవాలనీ, కార్యకర్తల బలం ఉన్న పార్టీ బీజేపీదే, వారి కష్టం ఎప్పుడూ మర్చిపోము. అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి మీస సంజీవ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ అంజా గౌడ్ మరియు ముస్తాబాద్ మండల శాఖ మరియు బిజెపి సీనియర్ నాయకులు మరియు తాజా మాజీ సర్పంచులు ఎంపిటిసిలు మరియు వివిధ మోర్చాల నాయకులు శక్తి కేంద్రం ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని వాసవి ఆధ్వర్యంలో సేవా తత్పరులు

చట్టం రామగుండం : గొప్పమనసున్న మహారాజు లయన్స్ క్లబ్ అఫ్ గోదావరిఖని వాసవి అధ్యక్షులు కొమురవెల్లి సుధాకర్ అరుణ మనుమరాలు కుమారి చిన్నారి సరోజన జన్మదినం పురస్కరించుకొని ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 320 జి ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ లయన్ మోర బద్రీశం విచ్చేసి కొమరవెల్లి సుధాకర్ చేసే సేవా కార్యక్రమాలను కొనియాడుచు, అభినందిస్తూ చిన్నారిని ఆశీర్వదించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వివిధ ప్రాంతాలలో పలు గొప్ప సేవ కార్యక్రమాలు సుధాకర్ నిర్వహించినారు. మొదటగా ఉదయం 8:30 గంటలకు లక్ష్మీ నగర్ లేబర్ అడ్డా దగ్గర 150 మందికి ఇడ్లీ అల్పాహారాన్ని అందించారు. పదిమంది నిరుపేదలకు నెలకు సరిపడా ఇంటి సరుకులను అలాగే గౌతమి నగర్ లోని ప్రజా పాఠశాలలో 120 మంది విద్యార్థులకు సరిపడా నోట్ బుక్స్, డైరీస్, బై, బెల్ట్స్, పెన్స్ తదితర సామాగ్రి అందించినారు.అలాగే వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మొక్కలు నాటడం, ఆటోనగర్లో నిరుపేదలకు స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్ తో పాటు నిరుపేదలకు నిత్యవసర సరుకులు పెద్దపెల్లిలోని మిషన్ హై స్కూల్లో స్కూలు విద్యార్థులకు నోట్ బుక్స్ తో పాటు స్కూల్ కి సంబంధించిన సామాగ్రి పంపిణీ చేశారు. ఇతరత్రా తదితర కార్యక్రమాలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కొమరవెల్లి సుధాకర్ తో పాటు వారి కుమారులు రోహిత్ రాహుల్, కోశాధికారి శ్రవణ్, రీజన్ చైర్మన్ కజాంపురం రాజేందర్ జోన్ చైర్మన్ నార్ల ప్రసాద్ బ్యాట్ కోఆర్డినేటర్స్ బంక రామస్వామి శేగంటి నరేష్, లైన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి అధ్యక్షులు మామిడిపల్లి శ్రీధర్ సెక్రటరీ కొల్లూరు విజేందర్ ట్రెజరర్ కొలిపాక సతీష్, కోదాటి ప్రవీణ్ జయప్రకాష్ చౌదా ఎస్ గోపాల్ రావు సురేష్ పటేల్, జ్యోతిరాం పాటిల్, శేగంటి విక్రమ్, బొల్లం అరుణ్ కుమార్, రావికంటి శశిధర్ తో పాటు లైన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని అధ్యక్షులు చందర్ గుప్తా తో పాటు వారి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి... బాధిత కుటుంబానికి బాసటగా నిలిచిన మహేష్ గుప్తా

చట్టం, శివ్వంపెట : మెదక్ జిల్లా శివ్వంపెట మండలం నవాబుపేట గ్రామానికి చెందిన ఫకీర్ కాసింబి అయినటువంటి శతాధిక వృద్ధురాలు 100 సంవత్సరాల పైచిలుకు జీవించి ఇటీవల మరణించడం జరిగింది. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు శివ్వంపెట మాజీ జడ్పిటిసి సభ్యులు పబ్బ మహేష్ గుప్తా శతాధి వృద్ధిరాలు మృతి పై ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గ్రామస్తుల కోరిక మేరకు బాధిత కుటుంబ సభ్యులకు మహేష్ గుప్తా 5000 రూపాయల తక్షణ ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా నేనుంటానని మహేష్ గుప్తా హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సాయం అందజేసిన మహేష్ గుప్తాకు నవాబుపేట గ్రామస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలముకుంద ఇంద్రేష్, సుర కంటి ప్రభాకర్ రెడ్డి, రాంపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, తిమ్మాపూర్ నవీన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

రాష్ట్ర సాంస్కృతిక కార్పొరేషన్ చైర్మన్ వెన్నెలను కలిసిన కాంగ్రెస్ నాయకులు

చట్టం, శివ్వంపెట : తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి కార్పొరేషన్ చైర్మన్ గుమ్మడి డాక్టర్ వెన్నెల, ను మెదక్ జిల్లా శివ్వంపెట మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రాష్ట్ర రాజధాని నగరంలోని గాం

బాసర త్రిబుల్ ఐటీ విద్యార్థులకు సర్కారు మొండిచేయి

- కులగణన అప్డేట్ డబ్బులు ఇవ్వని ప్రభుత్వం
- సిపిఓ కార్యాలయం నుండి స్పందన కరువు
- 8 నెలలుగా పెండింగ్ డబ్బులతో విద్యార్థుల ఆవేదన



చట్టం, నిర్మల్ ప్రతినిధి : ప్రతిష్టాత్మక రాజీవ్ గాంధీ సాంకేతిక విశ్వవిద్యాలయం బాసర త్రిబుల్ ఐటీ లో దాదాపు 8 వేల పైచిలుకు విద్యార్థులు ఇక్కడ చదువుకుంటారు. ఈ నే పథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం నవం బర్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పూలకనన సర్వేలో భాగంగా త్రిబుల్ ఐటీ విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వారిని విధులలో భాగంగా ఉపయోగించుకున్నారు. జిల్లా సిపిఓ కార్యాలయం నుండి అడ్మినిస్ట్రేషన్ ద్వారా బాసర త్రిబుల్ ఐటీ విద్యార్థులకు పంపాలని ఆదేశించాక ఇక్కడ ప్ర త్యేక ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో ముందుగా మాకు ప్రత్యేక శిక్షణ అందించిన తర్వాత సర్వేలో భాగంగా తిరగాలని చెప్తూ శి క్షణాలు ఇచ్చారు అనంతరం జిల్లా కేంద్రంతో పాటు. కడెం దస్తురాబాద్ ఖానాపూర్ మామడ సోన్ సారంగాపూర్ ది ల్వార్పూర్ నర్సాపూర్ లోకేశ్వరం కుంటాల కుబీర్ బైంసా తానూర్ బాసర ముధోల్ తో పాటు పలు మండలాల్లో ఆయా గ్రామాల్లోని విధి నిర్వహణలో భాగంగా కులగన్న సర్వే చే పట్టిన అనంతరం. బాసర త్రిబుల్ ఐటీ నుండి విద్యార్థిని వి ద్యార్థులు 1589 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది కులగణన సర్వే అనంతరం కళాశాలకు చేరుకొనగా రాష్ట్ర ప్రభుత్వ జిల్లా సిపిఓ కలెక్టర్ కార్యాలయం నుండి ఆదేశాలు ప్రకారం రాత్రి పగలు అనక కొన్ని సందర్భాల్లో ఉదయం 3 గంటల వరకు డాటా ఎంట్రీ అప్డేట్ చేస్తూ మా పనులను శ్రావ్యంగా పూర్తి చేసి అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఈ నేపథ్యంలో మాకు ఒక్కో దరఖా స్తుకు 30 రూపాయల చొప్పున డబ్బులు ఇస్తామని శిక్షణ తరగతుల్లో అధికారులు చెప్పడంతో దాదాపు 1,91,387 దరఖాస్తులను అప్డేట్ చేసి పంపడం జరిగింది ఈ నేప థ్యంలో మాకు రావాల్సిన డబ్బులు దాదాపు 5741,610 బాకీ రాష్ట్ర ప్రభుత్వం నుండి చెల్లాల్చి ఉండగా ఇప్పటివరకు ఎనిమిది నెలలు గడిచిన కానీ డబ్బులు రాకపోవడంతో, విద్యార్థులు తమ ఆవేదనతో సతమతమవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రతిష్టాత్మక కులగనన సమగ్ర సర్వే చేప ట్టింది. దానిలో భాగంగా మాకు కూడా వినియోగించుకున్నా రు కానీ డబ్బుల విషయంలో మాత్రం ఇప్పటివరకు సిపియు కార్యాలయం నుండి కానీ త్రిబుల్ ఐటీ కళాశాల అధికారుల నుండి డబ్బులు అడిగితే ఎలాంటి స్పందన రాలేకపోవడంతో ఎంత మొరపెట్టుకున్న స్పందించకపోవడంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే సిపిఓ కార్యాలయం నేరుగా విన్నవించగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బాసర త్రిబుల్ ఐటీవిద్యార్థుల పట్ల సమగ్ర కులగనన సర్వేలో వారిని వాడుకొని ఎందుకు డబ్బులు చెల్లించలేదని ఆగ్రహం వ్యక్తం చేసిన మాట విధితమే.. ఈ సందర్భంగా సిపిఓ కార్యాలయం నుండి శ్రీనివాస్ అధికారితో మాట్లాడగా రాష్ట్ర ప్రభుత్వం డబ్బులంటే కాస్త నెమ్మదిగానే డబ్బులు వస్తాయని చెప్తున్నా రు. ఇంకా నాలుగు నెలలు గడుస్తే పూర్తిగా సంవత్సరం అయిపోతుంది డబ్బులు వస్తాయని భావన ఇక పెట్టుకోవ డం నిమ్మకు నీరు వేసినట్లు అనే చందగా మారిపోయింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ తో పాటు సమగ్ర సర్వేలో పనిచేసిన వారికి ఇప్పటివరకు డబ్బులు రాలేదని కొందరు ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది కూడా ఇదే మాట చెబుతు న్నారు ఈ డబ్బులను ఎవరు కాల్ చేశారు ఎక్కడ నిలిచిపో యాయని మాట ప్రశ్నాత్మకంగా మారింది.

మీ డబ్బులు త్వరలో చెల్లిస్తాం

బాసర త్రిబుల్ ఐటీ విద్యార్థులు సిపిఓ కార్యాలయం ను ఆశ్రయించగా చరవాణిలో మాట్లాడక మీ డబ్బులు త్వరలో చెల్లిస్తామని కార్యాలయ అధికారి శ్రీనివాస్ విద్యార్థులతో మాట్లాడగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన డబ్బులు కొంత నెమ్మ దిగానే పని ఉంటుందని తెలపడంతో విద్యార్థులు కళాశాల కోఆర్డినేటర్ము కూడా ఇదే మాట తెలపడంతో వారు కూడా మాకు ఎలాంటి డబ్బులు జిల్లా రాష్ట్ర అధికారుల నుండి ఇప్ప టివరకు రాలేదని మాటను దాటివేస్తున్నారని తమ ఆవేదన వ్యక్తం చేస్తూ వివిధ పత్రిక ఛానల్ ద్వారా విద్యార్థులు తమ ఆవేదన భావంతో వ్యక్తం చేస్తున్నారు

స్పందించని సిపిఓ కార్యాలయం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పులగనాన సర్వేలో భాగంగా బాసర త్రిబుల్ ఐటీ విద్యార్థులే కాకుండా ఇతర అధికార యంత్రంగా సిబ్బంది మాతోపాటు సర్వేలో భాగంగా పాల్గొన్నారు మేము కళాశాలలో చదువుకునే విద్యార్థులం మాకు పనుల నిమిత్తం రాష్ట్ర జిల్లా ప్రభుత్వ యంత్రాంగం వాడుకున్నారు కానీ డబ్బులు చెల్లించే విషయంలో బకాయిలుగా మార్చి గత ఎనిమిది నెలల నుండి నిలిపివేశారు దీనితో సిపిఓ కార్యాలయం నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో విద్యార్థులు ఆందోళ నకు గురవుతున్నారు.

కనీసం కళాశాల అధికారులు కూడా స్పందించడం లేదు

పులకన సర్వేలో భాగంగా త్రిబుల్ ఐటీ కళాశాల నుండి 1000 మంది విద్యార్థిని విద్యార్థులకు సమగ్ర సర్వేలో పాల్గొనాలని కళాశాల కోఆర్డినేటర్ తీసుకెళ్లగా వారిని డబ్బుల విషయంలో ఎన్నిసార్లు మొరపెట్టుకున్న డబ్బుల విషయంలో అడగగా ఇప్పటివరకు రాష్ట్ర జిల్లా కార్యాలయ యంత్రాంగం నుండి ఇప్పటివరకు డబ్బులు ఏ కార్యాల యం నుండి కూడా మాకు అందలేవని తెలుపుతున్నారు దీనితో కళాశాల నుండి కూడా స్పందన లేకపోవడంతో ఇప్పటికే నిరాశతో హతమతమవుతున్నామని త్రిబుల్ ఐటీ విద్యార్థులు తమ తమ ఆవేదన తెలిపారు. ఇప్పటికైనా మేము చేసినటువంటి కష్టాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం కానీ జిల్లా యంత్రాంగం గాని సర్వేలు పాల్గొన్న విద్యార్థుల యొక్క పనులను గుర్తించి మా డబ్బులు మాకు చెల్లిస్తే బాగుంటుందని స్పందించి గౌరవ ముఖ్యమంత్రి కానీ మంత్రులు స్థానిక ఎమ్మెల్యేలు రాజకీయ నాయకులు మా పట్ల ప్రత్యేక తీసుకోవాలని త్రిబుల్ ఐటీ కళాశాల విద్యార్థు లు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

శ్రీ సరస్వతీ విద్యా మందిర్ లో అట్టహాసంగా బోనాల పండగ

చట్టం ఆర్మూర్: ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని టీచర్స్ కాలనీ లో గల శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో అట్టహాసంగా బోనాల పండగ కార్య క్రమం నిర్వహించారు. తెలంగాణా లోనే ఆషాడంలో అమ్మవారికి సమర్పించే బోనాలు ప్రత్యేకం. ఎలాంటి అంటువ్యాధులు పిల్లలకు, పెద్దలకు రాకుండా అమ్మవారు కాపాడాలని బోనాలని ప్రతి సంవత్సరం అమ్మవారికి సమర్పిస్తూ ఉంటారు. తెలంగాలో ప్రసిద్ధమైన పండగ బోనాలు. ఈ సందర్భంగా విద్యార్థి ని, విద్యార్థులు పోతరాజులు, శివ సత్తుల వేషంలో అందరిని ఆకట్టుకొన్నారు. పోతరాజు నృత్యాలతో, శివ సత్తుల ఆటలతో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మవారి బోనాలను పాఠశాలలో మాతాజీలు ఎత్తుకొని పిల్లలతో బోనాల ర్యాలీలో పాల్గొన్నారు. అమ్మవారి అలంకరణలో విద్యార్థులు చూ పారులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ భాను తేజ్, అభిమన్యు, ప్రిన్సిపల్ వినోద్ కుమార్, మాతాజీలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసుల ప్రజాసేవలో అప్రమత్తంగా ఉండాలి .. సిపి. పి.సాయి చైతన్య

చట్టం ధర్పల్లి: పోలీసులు నిరంతరం ప్రజాసేవలో అప్ర మత్తంగా ఉండాలని ,జిల్లా సిపి. పి .సాయి చైతన్య పోలీ సులకు సూచించారు. మంగళవారం ధర్పల్లి మండల కేంద్రంలోని సీఐ కార్యాలయాన్ని తనిఖీ చేసి పోలీస్ స్టేషన్లను ఆయన కలియతిరిగీ పోలీసుల పనితీరును గమనించారు. అనంతరం రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. నిరంతరం పోలీసులు ప్రజ లకు అండదండగా ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలని, వారికి న్యాయం చేయాలని సూచించారు. 5S విధానాన్ని అమలు చేస్తున్నారా లేదా అని ప్రశ్నించారు. సీసీ కెమెరాల ఆవశ్యకతను, ప్రజలకు వివరించి వ్యాపార కూడ ళ్లలో, గ్రామంలోని ప్రధాన kuuడళ్ళ వద్ద బిగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకుని, ప్రజలను చైతన్యవంతులు చేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉంచాలన్నారు. రౌడీ షీటర్ లను ప్రతిరోజు వారి దివ్య చర్యలు గ్రహించి మరో మారు వారు నేరాలకు పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గంజాయి మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలన్నారు. ప్రజలు రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకొని హెల్మెట్ ధరిస్తూ ప్రయాణించాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ .వెంకట రాజారెడ్డి .సిఐ. బిక్షపతి, సిరికొండ ఎస్సై, రామకృష్ణ. దర్పల్లి ఎస్సై, కళ్యాణి ,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కస్తూరిబా పాఠశాలను తనిఖీ చేసిన తాసిల్దార్

చట్టం ధర్పల్లి: ధర్పల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలను మంగళ వారం తాసిల్దార్ శాంతా ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ,భోజనంలో పౌష్టికాహార లోపం లేకుండా చూడాలన్నారు. వంట రూమ్ లోని సరుకులను పరిశీలించి ఎప్పటికప్పుడు తాజాగా ఉండే కూరగాయలు నాణ్యమైన బియ్యాన్ని చూసి వంట చేయాల న్నారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం అందించే వచ్చే అన్ని వసతులను వారికి కల్పించాలన్నారు. కస్తూరిబా పాట శాల , కాంపౌండ్ వాల్ పక్కన వర్షాలు పడి డ్రైనేజీ పూర్తిగా నిండిపోయి ఈగలు దోమలతో నిండిపోయిందని, వాటి ద్వారా అంటూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున, వాటిని మరమ్మతులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లత సంతోషిని వాణి ఉపాధ్యాయుల బృందం, తదితరులు పాల్గొన్నారు.

రామన్న పాదాల ఆలయాన్ని దర్శించుకున్న నిత్య బ్రహ్మానంద సరస్వతి స్వామీజీ

చట్టం ధర్పల్లి: ధర్పల్లి మండలంలోని ఓన్నజీపేట్ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో రామగిరి రామ న్న పాదాల ఆలయానికి మంగళవారం రిషికేష్ లో విద్యనభ్యసించిన పరిపూర్ణానంద స్వామి వారి శిష్యులైన శ్రీ నిత్య బ్రహ్మానంద సర స్వతి స్వామీజీ విచ్చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. ఆయన రాక సందర్భం గా ఆయా ఆలయాల్లో నీ గురువులు ఆయన దర్శనానికి విచ్చేశారు. ఆయనతోపాటు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సైతం ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ ఆలయం ఎంతో మహిమాన్వితమైనదని, ఆలయాభివృద్ధికి సంకల్పం గట్టిగా ఉందని స్వామీజీ వారితో తెలిపారు. అత్యంత త్వరలోనే ఈ ఆలయ అభివృద్ధి సమిష్టి కృషితో జరుగుతుందని ఆయన సూచించారు. స్వామి రాకను పురస్కరించుకొని అతిథులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అప్ప స్వామి రామకృష్ణస్వామి, శేఖర్,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బాగా రెడ్డి దేశ్ నాయక్ భగవంతు రెడ్డి డి నారాయణ ఎన్ గంగారం నాగభూషణం విట్టల్ రెడ్డి సత్యం ఆలయ పర్యవేక్షకురాలు శబరి లక్ష్మి, మురళి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాల రాష్ట్ర బంద్ కు టీ పి టి ఎఫ్ సంపూర్ణ మద్దతు

చట్టం రామగుండం : న్యూస్ గోదావరిఖని జూలై 23న విద్యార్థి సంఘాల రా ష్ట్రబంద్ కు టి పి టి ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం టి పి టి ఎఫ్ పెద్దపల్లి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్ మాట్లాడుతూ...ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉన్న వివిధ సమస్యల పరిష్కా రం కోసం, రేపు విద్యార్థి సంఘాల తలపెట్టిన విద్యాసంస్థల బంద్ కు తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం పెద్దపల్లి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతూ జిల్లా లోని ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు లెక్చరర్స్ స్వచ్ఛందంగా బందులో పాల్గొనాలని మన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేయాలని ఉపాధ్యాయులకు రాజేష్ యాదవ్ దిశా నిర్దేశం చేశారు.

నూతన రేషన్ కార్డుల పంపిణీ

చట్టం, నిజాంసాగర్ : రాష్ట్రంలో పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పరిపాలన సాగుతుందని, పదేళ్ల తర్వాత నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న లక్ష్యంతో నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమా న్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టి రేషన్ కార్డు లబ్దిదారులకు పండగ వాతావరణం కల్పించా రని పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు ఏలే. మల్లికార్జున్, రవీందర్ రెడ్డి లు అన్నారు. మంగళవారం జుక్కల్ నియోజకవర్గ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు ఆదేశాల మేరకు ఉమ్మడి నిజాం సాగర్, మహమ్మద్ నగర్ మండలాలలోని ప్రతి గ్రామ పంచాయతీలలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభు త్వం ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కృషితో అర్హులైన ప్రతి నిరుపేదలకు అందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే. మల్లికార్జున్,రవీందర్ రెడ్డి,సీనియర్ నాయకులు సూది రెడ్డి కిష్టారెడ్డి,గుర్రపు శ్రీనివాస్,సంకు లక్ష్మయ్య,గంగి రమేష్, ప్రజా పందరి,బంగ్లా ప్రవీణ్ కుమార్,బుడిమి శ్రీనివాస్,మంద బలరాం, బాల్ సాయిలు ఉమ్మడి మండలాల తహశీల్దార్లు బిక్షపతి,సవాయిసింగ్,ఆయా గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జన్మదిన వేడుకల్లో భాగంగా 'స్మైల్ ఏ గిఫ్ట్' కార్యక్రమం

చట్టం రామగుండం : టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెం ట్ పుట్టినరోజు సందర్భంగా స్మైల్ ఏ గిఫ్ట్ కార్యక్రమం కింద తిలక్ నగర్ కేంద్రంలోని విశ్వం కమిటీ హాల్ను ఈనెల 24 నుండి టిఆర్ఎస్ పార్టీ కమ్యూనిటీ హాల్గా పేరు మార్చి ఉచితంగా శుభ కార్యక్రమాలకు అందజే స్తున్నామని టిఆర్ఎస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా ప్రెసిడెంట్ రామగుండం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ప్రకటించారు. మంగళవారం విశ్వం కమిటీ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన సంతోషంగా మాట్లాడుతూ ఈనెల 24న రామగుండం నియోజకవర్గం పరిధిలోని 28 గ్రామపంచాయతీలో కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లో స్మైల్ ఏ గిఫ్ట్ కార్యక్రమం కింద పలు సామాజిక సేవా కార్యక్రమా లను చేపడుతున్నామని ఆయన స్పష్టం చేశారు గత 22 నెలల కాలంలో రామగుండం నియోజకవర్గంలో ప్రతిపక్ష హోదాలో అనేక కార్యక్రమాలు చేపట్టామని అధికార పార్టీ చేస్తున్న పనులకు నిరసన తెలుపుతూ వ్యతిరేకిస్తూ ప్రజా ఆమోదంతో పనులు చేయాలని ముందుకు సాగుతా ఉంటే ఇప్పటివరకు కోరుకొండ చందర్గా నాపై 12 కేసులు నమోదు చేపించారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా పట్టు విడవకుండా మా ప్రతిపక్ష హోదాను రామగుండం నియోజకవర్గంలో మరింత పటిష్టం చేసి గ్రామాలలో కార్పొరేషన్ పరిధిలో ఇకనుండి విరివిగా నిలదీసే కార్యక్రమాలను చేపడతామ ని అన్నారు. రాబోయే పంచాయితీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ సత్తా ఏమిటో చూపుతామని అప్పుడు తెలుస్తుంది ప్రతిపక్ష హోదాగా నేను ఈ ప్రాంతంలో ఏం చేస్తున్నా నని అన్నారు. రామగుండం నియోజకవర్గం ఒకటే కాదు మంథని పెద్దపల్లి నియోజకవర్గాలలో కూడా టి ఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలను ఉధృతం చేసి రాబోయే ఎన్నికల్లో పెద్దపెల్లి జిల్లాలో అత్యధిక శాతం పంచాయతీ సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు కైవసం చేసుకుని ముందుకు సాగుదామనే ధైర్యాన్ని వ్యక్తం చేశారు. ఈ పాత్రికేయుల సమావేశంలో బొడ్డుపల్లి రవీందర్ నూతి తిరుపతి వేణు రామరాజు గోపు ఐలయ్య యాదవ్ సరోజన కృష్ణవేణి పలు గ్రామాల నుండి వచ్చిన మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

వెల్లుట్లలో ఘనంగా పెద్దమ్మ తల్లికి బోనాలు

చట్టం, ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామంలో మంగళవారం పెద్దమ్మ తల్లికి ముదిరాజ్ సంఘ సభ్యులు ఘనంగా బోనాల పండుగ నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామ శివారులో ఉన్న పెద్ద మ్మతల్లి అమ్మవారి ఆలయం ఎదుట పచ్చని పందిరి వేసి ముగ్గులతో అందంగా అలంకరించారు. ఉదయం నుండే మహిళలు, యువతులు, చిన్నారి పిల్లలు తలంటు స్నానం చేసి ఇళ్ళ ముందు వాకిళ్ళలో కల్లాపి చల్లి ముగ్గులు పెట్టి పల్లె వాతావరణం మార్చి వేశారు అనంతరం మహిళలందరూ అందంగా ముస్తాబైనారు పలువురు మహిళలు అమ్మవారికి నూతన వస్త్రాలు సమ ర్పించి ఓడి బియ్యం పోశారు. అనంతరం నూతన వస్త్రాలు ధరించిన మహిళలు తమ ఇళ్ల నుండి బోనాలు ఎత్తు కొని డీజే చప్పుళ్ల, భాజా భజంత్రీల సందడి నడుమ ఊరేగింపుగా అమ్మవారి ఆలయం వరకు చేరుకున్నా రు. అమ్మవారి ఆలయం చుట్టూ ఐదు మార్లు ప్రదక్షిణ నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మ వారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధి గా కురిసి పాడి పంటలు బాగా పండి, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండేలా దీవించాలని మొ క్కుకున్నట్లు తెలిపారు. ఊరేగింపులో పలువురు బోనం ఎత్తుకొని చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జక్కుల సంతోష్ కుమార్, బైండ్ల పోచన్న, మాజీ సర్పంచ్ గంట సాయిలు,నర్వ శంకర్, దాసరి అంజయ్య, కన్నెబొయిన రాజు, అంజయ్య,నాట్క రి సాయిలు, నాట్కరి రాజు, ఓట్లం రవి, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పిల్లుట్ల గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

చట్టం. శివ్వంపెట : మెదక్ జిల్లా శివ్వంపెట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన సోమన్న గారి పోచ గౌడ్ అనా రోగ్య పరిస్థితుల వల్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ విషయం నర్సాపూర్ శాసనస భ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. బాధిత కుటుంబానికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం మంజూరైన 51 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం నాడు బాధిత కుటుంబ సభ్యులకు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు చింత స్వామి ఆధ్వర్యంలో అంద జేశారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచి సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరీకి కృషిచేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి బాధిత కుటుంబ సభ్యుల తరఫున పిల్లుట్ల గ్రామస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లుట్ల ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్, గొల్ల నాగయ్య, గుర్రాల గణేష్ సతీష్, సంద్ర సుదర్శన్, బుర్ర పోచ గౌడ్, పిల్లి మధు పిల్లి, కృష్ణ, డప్పు నర్సింలు, కుమ్మరి సురేష్, పాలడుగు వెంకటేష్, గుర్రాల సాయిలు, కుల్లయ్య గారి రామచంద్రన్, పిల్లి శ్రీనివాస్, దాసరి వీరేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి దారుణ హత్య

చట్టం, శివ్వంపెట : మెదక్ జిల్లా శివ్వంపెట మండల పరిధిలోని దొంతి, ఉసిరిక పల్లి మధ్యలో ప్రధాన రహదారి కి 100 మీటర్ల శివారులో గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. మృతదేహాన్ని గమనించిన స్థానికులు శివ్వంపె ట పోలీసులకు సమాచారం అందించారు. గుర్తుతెలియని వ్యక్తిని నగ్నంగా పడేసి రాయితో కొట్టి చంపి నట్లు తెలుస్తుంది. మృతుడు ఎవరు, ఎందుకు చంపారని, కోణంలో జిల్లా శివంపేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ వచ్చిన తర్వాత పరిశీలించి గుర్తు తెలియని వ్యక్తి మృత దేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తామని ఏఎస్ఐ, సాయిలు మీడియాతో మాట్లాడుతూ అంటున్నారు. మృతుని వేరేచోట చంపి ఇక్కడ పడి వేసారా, లేక, ఘటన స్థలం లోనే చంపారా, అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటన స్థలాన్ని సందర్శించిన తూప్రాన్ సీఐ రంగాకృష్ణ శివ్వం పెట ఎస్సై మధుకర్ రెడ్డి, ఘటన స్థలంలో తూప్రాన్ సిఐ రంగకృష్ణ మాట్లాడుతూ ఘటన స్థలంలో ప్రస్తుతం మృతుడిని గుర్తుతెలియని వ్యక్తిగా భావిస్తున్నామని, ఎవరికైనా మృతుడి ఆచూకీ లభిస్తే తమకు సమాచారం అందించాలని సిఐ రంగా కృష్ణ విజ్ఞప్తి చేశారు.

బాసర పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

చట్టం, బాసర : నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని మంగళవారం ప్రాథమిక పాఠశాల బాసరలో ఆషాడ మాసంను పురస్కరించుకొని అమ్మవారికి విద్యార్థులు ఉపాధ్యాయులు. ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. బోనమును అమ్మ వారికి నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఇట్టి బోనాల జాతరలో భాగంగా విద్యార్థులు తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలకు అనుగుణంగా ఉట్టిపడేలా నృత్యlu చేస్తూ ప్రదర్శన చేపట్టి శివశక్తుల పోతరాజులు వేషధారణతో ని మ్మకొమ్మలు పట్టుకొని కొట్టి వచ్చేలా పోతరాజు లాగా కనబడ్డారు మంగళహారతులు పట్టుకొని అద్భుతంగా సాంప్రదాయ పద్ధతిలో అమ్మవారికి బోనాలు సమర్పించారు. విన్యాసాలు చేస్తూ విద్యార్థిని విద్యార్థులతో పాటు పలువురు ఆహుతులకు ఎంతగానో అందర్ని ఆకట్టుకున్నారు. ఇట్టి బోనాల పండుగలో వివిధ పాఠశాల లకు చెందిన ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంగారావు, శ్రీనివాస్, జనార్ధన్, ఉపా ధ్యాయురాలు రాజేశ్వరి, శృతి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్మైల్స్ ద స్కూల్ లో బోనాలు సెలబ్రేషన్స్

చట్టం ఆర్మూర్: ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీ లో గల స్మైల్స్ ద స్కూల్ లో ఘనంగా బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపా ధ్యాయులు బోనాలు నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అందకూర్ చెరువులో గుర్తుతెలియని మృత దే

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడదాం

▶ బ్లాక్ స్పాట్ రహిత పట్టణానికి కృషి చేద్దాం

చట్టం సిద్దిపేట ప్రతినిధి : చైర్ పర్సన్ కడవెరుగు మంజుల రాజనర్స్ , కమిషనర్ అశ్రిత్ కుమార్, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు పురపాలక సంఘ కార్యాలయంలో రిసోర్స్ పర్సన్స్ (ఆర్ పి) లతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ సిద్దిపేట పట్టణం అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలిచేదని ఇకపై కూడా సిద్దిపేట పట్టణాన్ని దేశంలో అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలుపుటకై మనమందరం కృషి చేయాలన్నారు. ప్రతిరోజు ఉదయాన్నే వార్డ్ ఆఫీసర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో కలిసి ఉదయాన్నే మున్సిపల్ చెత్త వాహనం తో ఇంటింటికి వెలుతు 100% చెత్త సేకరణ జరిగేలా చూడాలన్నారు. సిద్దిపేట పట్టణాన్ని చెత్త రేఖ పట్టణంగా తీర్చిదిద్దుటకు అందరు కృషి చేయాలన్నారు. పట్టణంలో ఎక్కడ కూడా చెత్తకుప్పలు , ప్లాస్టిక్ అనిపించకుండా చూడాలన్నారు. క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వాటి బారిన పడకుండా పట్టణంలో ప్లాస్టిక్ నిషేధిస్తూ హోటల్స్, టిఫిన్ సెంటర్, కిరాణా దుకాణాలు ,మాంసం విక్రయ దుకాణాలు ఇతర దుకాణాలలో ప్లాస్టిక్ పై తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ వాడకుండా ఉండేల వారికి అవగాహన ప్లాస్టిక్ కవర్ ల వలన జరిగే అనర్థాలపై వారికి అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛ సిద్దిపేట తీర్చిదిద్దేందుకు పాలకవర్గం సైతం ఎంతో కృషి చేస్తుందని గుర్తు చేశారు. పాలకవర్గం అంతా కూడా స్వచ్ఛ సిద్దిపేటగా మార్చుకునేందుకు నడుస్తూ చెత్త ఎరుదాం అని కార్యక్రమం నిర్వహించి బహిరంగ ప్రాంతాల్లో చెత్త వేయకుండా ఉండడానికి అవగాహన సైతం కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. పట్టణంలో ఉన్నటువంటి చెత్త కుప్పలకు కారణమవుతున్న వారిని గుర్తించుటకు సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేయడం జరిగిందని చెత్త వేసే వారిని గుర్తించి జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఉదయాన్నే వార్డులలో చెత్త వాహనం వెంట తిరుగుతున్న సమయంలో మున్సిపల్ వాహనానికి చెత్త ఇవ్వని వారి వివరాలను నమోదు చేసుకుని వారు చెత్త ఎక్కడ వేస్తున్నారు గుర్తించి వారికి అవగాహన కల్పించి మరోసారి చెత్త బహిరంగ ప్రాంతాల్లో వేయటం పునరావృతమైనట్లయితే జరిమానా విధించాలన్నారు. చెత్త బహిరంగ ప్రాంతాల్లో వేసే వారికి, ప్లాస్టిక్ కవర్ లను వినియోగించే వారికి అవగాహన కల్పించి జరిమానా విధించుటకై ప్రత్యేక బృందం ఏర్పాటు చేయడం జరిగిందని వారికి చెత్త ఇవ్వని వారి వివరాలను అందజేయాలన్నారు. సిద్దిపేట పట్టణంలో ఇంటింటి చెత్త సేకరణ 100% జరుగుటకై ఇటీవల నూతన వాహనాలను సైతం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. పట్టణ ప్రజలు సైతం ఎవరైనా బహిరంగ ప్రాంతాల్లో, ఆరు బయట గాని చెత్త వేయడం గమనించినట్లయితే వెంటనే పురపాలక సంఘం సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. స్వచ్ఛ సిద్దిపేటకు ప్రజల సహకారం సైతం తప్పనిసరన్నారు. ప్రతి నెల ఆర్ పి లు నిర్వహించే ఎస్ ఎల్ ఎఫ్ సమావేశంలో సైతం ఇట్టి విషయాలను మహిళలకు తెలియపరచాలన్నారు. వర్షాకాలం కాబట్టి ఇంటి ఆవరణ, పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కూడా అనగా నీటి హౌజ్ లు, పూల కుండీలు, టైర్ లు, కూలర్లు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. వాటి వలన దోమ లార్వా వృద్ధి చెంది దోమల వలన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడాలన్నారు. పట్టణ ప్రజలలో సైతం బహిరంగ ప్రాంతాల్లో చెత్త వేసినట్లయితే పురపాలక సంఘం వారు అవగాహన కల్పించి జరిమానా విధిస్తారు అన్న అవగాహన రావాలన్నారు. ఇదివరకు పట్టణంలో మొత్తం దాదాపు 158 బ్లాక్ స్పాట్ లు ఉండేవని అవి ఇప్పుడు 22 వరకు తగ్గాయని వాటిని సైతం లేకుండా కృషి చేయాలన్నారు. పట్టణంలో మాంసాన్ని విక్రయించే వారు సైతం మేకలను వధించుటకు ఇరుకోట్ వద్ద స్లాటర్ నిర్మాణం చేయడం జరిగిందని కావున మాంసం విక్రయదారులు అంతా కూడా ఇట్టి స్లాటర్ హౌజ్ సద్వినియోగం చేసుకునీ మేకలను అక్కడి వదించాలని మార్కెట్లలో విక్రయించే మాంసాలపై తప్పనిసరిగా పురపాలక సంబంధించిన స్టాంపు ఉంటేనే విక్రయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అక్కడ ఉన్నటువంటి డాక్టర్లు మాంసాన్ని ఆరోగ్యకరమైనదని నిర్ధారణ చేసిన మాంసాన్ని మాత్రమే పట్టణంలో విక్రయించాలన్నారు. వార్డులలో ఇకపై ఉదయాన్నే పారిశుద్ధ్య పనుల నిర్వహణపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానన్నారు. పట్టణ ప్రజల సైతం మంచినీటిని వృధా చేయకూడదని కొంతమంది తమ ఇళ్ళ ముందు ఉన్నటువంటి దుమ్మును చీపురులతో ఊడ్చకుండా నీటితో రోడ్లను శుభ్రం చేస్తున్నారని అలా చేయడం వలన రోడ్డు నాణ్యత దెబ్బతింటుందన్నారు.

డీపీఓ దిష్టిబొమ్మ దగ్ధం

చట్టం శంకరపట్నం : ప్రభుత్వ భూములను పరిరక్షించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) తీరుపై తెలంగాణ జన సమితి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మొలంగూరు గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి కబ్జాకు గురికావడంపై డీపీఓ స్పందించకపోవడాన్ని నిరసిస్తూ, మంగళవారం శంకరపట్నం మండలం అంబేద్కర్ కూడలి వద్ద టీజేఎస్, సీపీఐ ఆధ్వర్యంలో డీపీఓ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి టీజేఎస్ జిల్లా అధ్యక్షులు మోరె గణేష్, సీపీఐ మండల కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు పిట్టల సమ్మయ్య హాజరయ్యారు. టీజేఎస్ మండల పార్టీ అధ్యక్షులు నెలవేణి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ నిరసనలో మోరె గణేష్ మాట్లాడుతూ, మొలంగూరు గ్రామ శివారులోని సర్వేనెంబర్ 703లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన ప్రభుత్వ భూమిని కొందరు కబ్జాదారులు ఆక్రమించారని, అక్రమంగా రేకుల షెడ్లు, కొట్టములు నిర్మించారని ఆరోపించారు. దాదాపు ఎనిమిది నెలలుగా టీజేఎస్, ఇతర సంఘాలతో కలిసి అనేక పోరాటాలు, ఉద్యమాలు, నిరసనలు, నిరాహార దీక్షలు, ముట్టడి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ గారు డీపీఓ, ఎమ్మార్వోలను పూర్తి విచారణ చేపట్టి నివేదిక అందించాల్సిందిగా ఆదేశించారని గుర్తు చేశారు. ఎమ్మార్వో స్పందించి భౌతికంగా తనిఖీ చేసి హద్దులను గుర్తించి భూమిని పరిశీలించినప్పటికీ, జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి మాత్రం దాదాపు 20 రోజులుగా స్పందించకుండా కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం వహించారని మోరె గణేష్ మండిపడ్డారు. ఇకనైనా అధికారి స్పందించకపోతే రానున్న రోజుల్లో అన్ని పార్టీలు, సంఘాలను కలుపుకొని గూడులేని నిరుపేదలకు 100 గుడిసెలు వేయించి ఇప్పిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి అరికెళ్ల స్రవంతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మావునూరి గణేష్, యువజన సమితి జిల్లా అధ్యక్షులు అరికేల్ల భాను, సిపిఐ నాయకులు గోదారి లక్ష్మణ్, పొన్నగంటి శ్రీనివాస్, రేగుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాసర గోదావరిలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ మహిళ

చట్టం, బాసర : పవిత్ర పుణ్యక్షేత్రమైన చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్ర సమీపాన పుణ్య నది గోదావరి నదిలో మంగళవారం ఓ మహిళ గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడుతుండగా గమనించిన బ్లూ కోర్ట్ టీం బాసర పోలీసులు ఆమెను కాపాడారు. నిర్మాల్ జిల్లా బాసర ఆరోగ్యసమస్యల కారణంగా జీవితం పై విరక్తి చెంది ఓ మహిళ గోదావరి నదిలో ఆత్మహత్యా చేసుకోవడానికి వచ్చిన నిజామాబాద్ జిల్లా సిర్పూర్ మండలానికి చెందిన గంగమణి.. అనే మహిళ నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడుతుండగా అక్కడే విధి నిర్వహణలో ఉన్న బ్లూ కోర్ట్ టీం మోహన్ సింగ్ గణేష్ గమనించి మహిళను కాపాడారు. గమనించిన కానిస్టేబుల్ మోహన్ సింగ్,హోంగార్డు గణేష్ గంగమణి ని కాపాడినా తరుణంలో అనంతరం బాసర పోలీస్ స్టేషన్కు తరలించి ఇద్దరు భార్యాభర్తలకు ప్రత్యేక కౌన్సిలింగ్ అందించి అనంతరం వారి గ్రామానికి పంపినారు దీనితో మోహన్ సింగ్ గణేష్ పోలీసులకు భక్తులు గ్రామస్తులు పోలీసు సిబ్బంది తదితరులు అభినందించారు.

సీసీ రోడ్ల పనులను పరిశీలించిన ఎంపీడీవో



చట్టం, కుబీర్ : నిర్మల్ జిల్లా కుబీర్ మండల పరిధిలోని కస్రా గ్రామంలో మంగళవారం పలు అభివృద్ధి పనులను ఎంపీడీవో సాగర్ రెడ్డి పరిశీలించారు. మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన సిసి రోడ్లను పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణరావు పటేల్ ఆధ్వర్యంలో కస్ర తాండా ఐదు లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కుబీర్ మండల్ జనరల్ సెక్రెటరీ పి.శివాజీ, తోకలు సంతోష్, రాథోడ్ బురాజి, రాథోడ్ రంగారావు, పర్లాత్ జాదవ్, వెంకటి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాలానుగుణ వ్యాధుల నియంత్రణపై అవగాహన ర్యాలీ

చట్టం, నిర్మల్ ప్రతినిధి : కాలానుగుణ వ్యాధుల నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత అంశాలపై మంగళవారం దిలావార్ పూర్ లో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భాగంగా వర్షాకాలం కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తత, పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత, తదితర అంశాలపై గ్రామస్థులకు అవగాహన కలిగేలా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిపిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజలంతా వ్యాధులు వ్యాపించకుండా తగు జాగ్రత్తల చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతీ ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉంటూ, శుభ్రతను పాటించాలని తెలిపారు. ఈ అవగాహన ర్యాలీలో ఎంపీడీవో అరుణరాణి, ఎంపీఓ, మహిళా సంఘాలు, ఆశాలు, ఎఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దాశరథి కృష్ణమాచార్య 100వ జయంతి

చట్టం సిద్దిపేట ప్రతినిధి : దాశరథి కృష్ణమాచార్య 100వ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన సమావేశంలో సిద్దిపేట జాతీయ సాహిత్య పరిషత్ కవులు ఎన్నవెల్లి రాజమౌళి, ఉంద్రాళ్ళ రాజేశం, వరుకోలు లక్ష్మయ్య, మిట్టపల్లి పర్శరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాశరథి సాహిత్యం అజరామరమని, తెలంగాణ కోటి రతనాల వీణ అని నిననినదించిన దాశరథి సాహిత్యం మరువలేమన్నారు. 2025 గాను దాశరథి రాష్ట్ర ప్రభుత్వ పురస్కారాన్ని ప్రముఖ కవి అన్నవరం దేవేందర్ కు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఇందిరమ్మ ఇండ్లకు ఇటుక సరఫరా ధర నిర్ణయం – ఒక్కో ఇటుకకు రూ.5.50

చట్టం, పెద్దపల్లి ప్రతినిధి : పెద్దపల్లి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇటుకలను ఒక్కో ఇటుక 5 రూపాయల 50 పైసలకు సరఫరా చేసేందుకు ఇటుక బట్టీల యాజమానులు నిర్ణయించారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటుక బట్టీల యాజమాను లతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి పెద్దపల్లి జిల్లాలో ఉన్న 102 ఇటుక బట్టీల నుంచి తక్కువ ధరకు ఇటుక సరఫరా చేయాలని వారిని ఒప్పించడం జరిగింది. మొదటి విడత కింద పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం 9 వేల 421 ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపు చేయగా ఇప్పటివరకు 6 వేల 18 ఇండ్లను లబ్ధిదారులకు మంజూరు చేసామని, 3 వేల 847 గృహాలకు మార్కింగ్ చేసి బేస్మెంట్ పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 12,000 ఇటుకల అవసరం అవుతాయని, ఒక్కో ఇటుక 5 రూపాయల 50 పైసలకు సరఫరా చేసేందుకు జిల్లాలో ఉన్న 102 ఇటుక బట్టీల యాజమాన్యుల సమావేశంలో నిర్ణయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి, శ్రీరాంపూర్, పాలకుర్తి, కమాన్ పూర్ మండలాల్లోని లబ్ధిదారులకు పెద్దపల్లి మండలంలో తయారుచేసిన ఇటుక బట్టీల నుంచి, సుల్తానాబాద్ ఓదెల, ఎలిగేడు, జూలపల్లి మండలాల్లోని లబ్ధిదారులకు సుల్తానాబాద్ మండలంలో తయారుచేసిన ఇటుక బట్టీల నుంచి సరఫరా అవుతుందని అన్నారు. ధర్మారం మండలంలోని ఇటుక బట్టీలు ధర్మారం మండలానికి, రామగిరి , రామగుండం మండలాల్లో తయారు అయ్యే ఇటుక బట్టీల నుంచి రామగిరి మంథని ముత్తారం మంథని మండలాలకు ఇటుకల సరఫరా అవుతాయని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం అవసరమైన ఇటుకలను ప్రతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుడు ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి ద్వారా ఒకేసారి లిఫ్ట్ చేయుటకు వాహన సంఖ్య తో పర్మిట్ లెటర్ ఎంపీడీవో ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను పూర్తి స్థాయిలో త్వరగా నిర్మించుకోవాలని, ఈ ప్రక్రియను పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి, పిడి హౌసింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

లింగంపేట్‌లో ఆధార్ సెంటర్ ప్రారంభించాలి

చట్టం న్యూస్ లింగంపేట్ : లింగంపేట మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ను ప్రారంభించాలని తహసీల్దార్ సురేష్ కు బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు, ఈసందర్భంగా బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ మాట్లాడుతు లింగంపేట మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండల కేంద్రంలో సుమారు రెండు సంవత్సరాల నుండి ఆధార్ సెంటర్ లేక ఆధార్లో మార్పులు చేర్పుల కోసం మరియు నూతన ఆధార్ కోసం ఇతర ప్రాంతాలు అయిన తాడ్వాయి, ఎల్లారెడ్డి, కామారెడ్డి, తదితర ప్రాంతాలకు వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు, మండల ప్రజలను తీవ్ర ఇబ్బంది పెడుతుంది విద్యా సంవత్సరం ప్రారంభమై నూతన విద్యార్థులకు ఆధారు లేకుండా స్కూల్ లలో అడ్మిషన్లు తీసుకోవడం లేదు విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నో ఇబ్బందులు పడుతూ నెలలు గడిచినా కూడా విద్యార్థులకు ఆధార్ కార్డును తీసుకు రాలేకపోతున్నారని బాధపడుతున్నానని అన్నారు. వెంటనే స్పందించి తహసీల్దార్ ఆధార్ సెంటర్ ని ప్రారంభించాలని చెప్పి వారికి వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగంపేట మండలం అధ్యక్షులు బొల్లారం క్రాంతి కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు జక్సానీ దత్తు రాములు, జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్ల రామచంద్ర చారి, మండల ప్రధాన కార్యదర్శి సుభాష్ మండల ఉపాధ్యక్షులు కోలా అల్లూరి మరియు దురిశెట్టి రవి బూత్ అధ్యక్షులు బొల్లు గణేష్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెస్ట్ హాల్స్, సేఫ్టీ లాకర్లు, ఇతర కనీస సౌకర్యాలపై కార్మికుల అసంతృప్తి

రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి

చట్టం రామగుండం : ఆర్జీవన్ జీడికే 11 ఇంక్లైన్ కార్మికుల కనీస సౌకర్యాలు ఎలా ఉన్నాయని గని పై ఉన్న రెస్ట్ షెడ్లు భోజనం చేస్తున్న ప్రదేశాలను కార్మికులతో కలిసి రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజా రెడ్డి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ... మాకు కనీసం వస్తువులు భద్రపరచుకోవడానికి లాకర్స్ లేవని, ఇలా చెక్క పెట్టలలో వస్తువులను దాచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఉన్న పాత రేకుల షెడ్లు కూడా వర్షం వస్తే ఊరుస్తున్న పరిస్థితి ఉందని, బట్టలు ఆరేసుకోవడానికి ప్యాన్ సౌకర్యం సరిగా లేని పరిస్థితి ఉందని, ఉదయం భోజనం చేస్తున్నప్పుడు కోతుల బెదిరింపులతో ఆందోళన చెందవలసిన పరిస్థితి ఉందని, కుక్కలు కోతులు పాములు మాతో పాటే సహ జీవనం కొనసాగిస్తున్న పరిస్థితులలో భయాందోళన చెందుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు యాజమాన్యానికి చెప్పుకున్న కనీస సౌకర్యాలు కల్పించలేకపోతున్నారని తెలియజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు రాజారెడ్డి మాట్లాడుతూ... సింగరేణి యాజమాన్యం ఉత్పత్తి పైనే కాదు కార్మికుల కనీస సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత ఉందని, తక్షణమే కార్మికులు ఆవేదనతో వ్యక్తం చేస్తున్న ప్రకారం చెక్క పెట్టల స్థానంలో సేఫ్టీ లాకర్స్ ఏర్పాటు చేయాలని ఇప్పుడున్న ఈ రేకుల షెడ్లను రిపేర్లు చేయించి కార్మికులకు సౌకర్యంగా ఉండే విధంగా చూడాలని, కోతులు కుక్కలు పాముల బారి నుండి కాపాడాలని తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని యాజమాన్యానికి తెలియజేశారు. గుర్తింపు సంఘం మార్పిలో జరిగిన స్ట్రక్చరల్ సమావేశంలో యాజమాన్యాన్ని ఒప్పించామని గొప్పలు చెప్పి నేడు ఆ ఒప్పుకున్న విషయాన్ని ఎందుకు అమలు చేయించలేకపోతున్నారో కార్మికులకు చెప్పలేక ముఖం చాటేస్తున్న తీరును కార్మికులు గమనించాలని,రక్షణ విషయంలో నిర్లక్ష్యం వద్దని బాట బూట్లు ఇప్పిస్తామని పలు సమావేశాల్లో చెప్పిన గుర్తింపు సంఘం యాజమాన్యం నాణ్యతలేని బూట్లు ఇస్తుంటే నోరు మెదపడం లేదని, కోల్ ఇండియాలో జరిగిన ఒప్పందం ప్రకారం కార్మికులకు నాణ్యత గల డ్రెస్ కై 12,500వేల రూపాయలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. త్వరలో కార్మికుల సమస్యలపై కార్మికులతో పలు ఆందోళనా పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. ఆర్జీవన్ అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, బొగ్గారం శ్రీనివాసరావు, మహేందర్, లక్ష్మణరావు, కార్మికులు పాల్గొన్నారు.

నూతన రేషన్ కార్డుల పంపిణి

చట్టం గాంధారి: కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని కయితి తాండ గ్రామంలో మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు నిర్వహించినట్లు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మంజ దౌలత్ రామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో గడపగడపకి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి బామన్ సురేష్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్, అనిల్ జనరల్ సెక్రెటరీ, వెంకట్రావు, దశరథ్, హరిదాస్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, కారోబార్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

హరినమ సప్తహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామారావు పటేల్

చట్టం, కుబీర్ : నిర్మల్ జిల్లా కుబీర్ మండల పరిధిలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని ముధో నియోజకవర్గ స్థానిక శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ దర్శించుకుని మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గత ఎనిమిది రోజులపాటు సప్త వేడుకలు చేపట్టగా సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి హరినామ సప్త వేడుకల్లో భాగంగా హరి పార్ట్ హరికథ భక్తి భావనతో భజనలు కీర్తనలు చేపట్టగా నేలతాడాల మధ్య ఆలయం మార్మోగగా స్థానిక ఎమ్మెల్యే సప్త వేడుకలు పాల్గొని తాళాలు వాయించి. అనంతరం వారు మాట్లాడుతూ భక్తితోనే మనిషి యొక్క దురాచారాలను విముక్తి అవుతుందని ముఖ్యంగా మనిషి దేశ హిందూ సాంప్రదాయాలను సంస్కృతిని పాటిస్తూ ఇలాంటి భక్తి భావనాలు కలిగి ఉన్న వారు ప్రతి ఒక్కరు మంచి మార్గాన్ని ఎంచుకొని తమ శేష జీవితంలో బాగుపడతారని కొందరు యువత చెడు మార్గాలను ఎంచుకొని మత్తు పానీయాలకు బానిసలై రోడ్డు ప్రమాదంలో అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్యలు చేసుకోవడం జరగడంతో వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడుతున్నారని అన్నారు. అనంతరం భక్తులు చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా ఎమ్మెల్యే భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు భక్తులు తదితరులు ఉన్నారు.

అక్రమంగా నిర్మించిన హెల్త్ సెంటర్‌ను కూల్చివేయాలని సబ్ కలెక్టర్‌కు వినతి

చట్టం, బోధన్ : హుంసా గ్రామ పంచాయతీ పక్కన తన పూర్వీకుల స్థలంపై నిర్మించబడిన హెల్త్ సెంటర్‌ను తక్షణమే కూల్చివేయాలని బోధన్ నియోజకవర్గ బిఆర్ఎస్ యువజన ఉపాధ్యక్షులు సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సంబంధిత స్థలం గ్రామ పంచాయతీకి చెందినది కాదని, నిర్మాణం చేయరాదని, ఇప్పటికే నిర్మించబడిన భవనాన్ని తొలగించి మునుపటిలా స్థితిని పునరుద్ధరించాలని హైకోర్టు ఆదేశించినట్లు తెలిపారు. ఆర్డర్ వచ్చిన రెండేళ్లైనా చర్యలు లేకపోవడం వల్ల కొంతమంది కాంగ్రెస్ నేతలు రాజకీయ లబ్ధి కోసం దీనిని ఉపయోగించుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం తమ స్థలాన్ని తిరిగి అప్పగించాలని వారు డిమాండ్ చేశారు.

మహాకవి దాశరథి కృష్ణమాచార్యుల జయంతి ఉత్సవాలు

చట్టం శంకరపట్నం : కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో మహాకవి దాశరథి కృష్ణమాచార్యుల జయంతి ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో సాహిత్యం పట్ల ఆసక్తిని పెంపొందించే లక్ష్యంతో పద్య పఠన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి వి. సరిత, సభాధ్యక్షులుగా, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దాశరథి కృష్ణమాచార్యుల జీవితం, రచనలు విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకం. ఆయన సాహిత్యం స్వాతంత్ర్య భావజాలాన్ని, సామాజిక చైతన్యాన్ని, తెలంగాణ ప్రతిఘటన నినాదాన్ని, విప్లవ పోరాట తంతాను ప్రతిబింబిస్తుంది" అని పేర్కొన్నారు. ఈ జయంతి ఉత్సవ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సాహిత్యానురాగం, దేశభక్తి, సంస్కృతి పట్ల గౌరవం పెంపొందాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా సాగడానికి సహకరించిన ఉపాధ్యాయులు ప్రభాకర్, రాజు, సతీష్ కుమార్, మహేందర్, రమణారెడ్డి, మధుకర్, కనక లక్ష్మి, నాగమణి, ఫర్హీన, సంధ్యా, ఆర్ రజిత, ఎస్ రజిత, అనిత, జ్యోతిలతో పాటు విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

చట్టం, బాసర : నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్తీక రావ్ కుటుంబానికి మంగళవారం మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. అనంతరం వారి మరణాన్ని గల కారణాలను కుటుంబ సభ్యులకు అడిగి తెలుసుకున్నారు. పట్వారి రాజు కు ప్రగాఢ సానుభూతి తెలిపి మనో ధైర్యాన్ని అందించారు. అనంతరం పదిహేను రోజుల క్రితం బాసరలో తాగిన మైకంలో ఓ ఆటో డ్రైవర్ మొదటి ఆర్చి గేట్ వద్ద వాకింగ్ కు వెళ్తున్న వారిని ఢ

కమ్యూనిస్ట్ ఉద్యమ కెరటం దిగ్గజం అచ్యుతానందన్



కమ్యూనిస్టు యోధుడు, కేరళ మాజీ ముఖ్యమంత్రి, కేరళ రాష్ట్రాన్ని ఆధునిక రాష్ట్ర స్థాయికి అభివృద్ధిపరిచిన అనేక మహత్తర పోరాటాలకు మారుపేరుగా నిలిచిన కామ్రేడ్ వీఎస్ అచ్యుతానందన్ మరణం కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీరని లోటు నూట రెండేండ్ల నిండు జీవితం గడిపిన వీఎస్ ఎనిమిదిన్నర దశాబ్దాలకు పైగా రాజకీయ అనుభవాన్ని గడించారు. కేరళలో కమ్యూనిస్టు ఉద్యమ అభివృద్ధిలో ఆటు పోట్లన్నింటినీ దగ్గరగా చూసిన యోధుడాయన. పక్షవాతం, వయో భారంతో వచ్చిన ఇతర అనారోగ్య సమస్యలు పట్టి పీడిస్తుండడంతో క్రియాశీల రాజకీయాల నుంచి విరమించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. వీఎస్‌గా అందరికీ సుపరిచితుడైన వెళిక్కకథ శంకరన్ అచ్యుతానందన్ కేరళ అసెంబ్లీకి ఏడు పర్యాయాలు ఎన్నికయ్యారు.ప్రస్తుతం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఉన్న ఆయన ఒక పర్యాయం ముఖ్యమంత్రిగా (20062011), మూడు పర్యాయాలు ప్రతిపక్ష నాయకునిగా వ్యవహరించారు. 198091 వరకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. అవినీతికి, ప్రభుత్వ అణచివేతకు వ్యతిరేకంగా రాజీపడని రీతిలో నిలిచారు. 1956లో కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడయ్యారు. 1957లో అలప్పుజ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1958లో పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడయ్యారు. కమ్యూనిస్టు ఉద్యమంలో రివిజనిస్టు ధోరణులకు వ్యతిరేకంగా 1964లో ఉమ్మడి పార్టీ జాతీయ కౌన్సిల్ సమావేశాన్ని బారుకాట్ చేసిన 32 మంది కౌన్సిల్ సభ్యుల్లో. కేరళకు చెందిన ఏడుగురిలో వీఎస్ ఒకరు. ఆయన మరణంతో ఇప్పుడు ఆ తరం అంతా నిష్క్రమించినట్లైంది. 1964లో కోల్‌కతాలో జరిగిన పార్టీ మహాసభలో కేంద్ర కమిటీకి మొదటిసారి ఎన్నికయ్యారు. 1985లో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడయ్యారు. 2016లో అధికారంలోకి వచ్చిన ఎల్‌డిఎఫ్ ప్రభుత్వంలో పాలనాపరమైన సంస్కరణల కమిషన్ చైర్మెన్‌గా నియమితులయ్యారు. వీఎస్ గొప్ప నిర్మాణదక్షుడు. వివిధ పోరాటాలకు ఆయన స్వయంగా నాయకత్వం వహించారు. 1920 అక్టోబరు 20న అలప్పుజా జిల్లాలోని పున్నప్ర వెంటలాతర కుటుంబంలో పున్నప్ర వెళిక్కకథ అయ్యన్ శంకరన్, అక్కమ్మ అలియాస్ కార్తియాని దంపతులకు రెండవ కుమారుడుగా వీఎస్ జన్మించారు. ఆయన విద్యాభ్యాసమంతా పున్నప్ర పరపూర్ ప్రభుత్వ పాఠశాలలోనూ, కలార్‌కోడ్ పాఠశాలలోనూ సాగింది. ఆయనకు నాలుగేండ్ల వయసులోనే తల్లి మసూచితో చనిపోయారు. ఏడవ తరగతిలో వుండగా తండ్రి చనిపోయారు. దాంతో ఆయన చదువుకు స్వస్తి పలికి, తన అన్న నడుపుతున్న టైలర్ షాపులోనే సహాయకునిగా చేరాడు. ఆ తరువాత అస్పిన్వాల్ కంపెనీలో కోయిర్ (కొబ్బరి పీచు) వర్కర్‌గా చేరారు. మూడేండ్ల పాటు ఆ కంపెనీలో కొబ్బరిపీచు కార్మికులందరినీ సంఘటితపరిచారు. 17 ఏండ్ల వయసులో కమ్యూనిస్టు పార్టీలో చేరారు.కేరళలో కమ్యూనిస్టు ఉద్యమ వ్యవస్థాపకుడు పి. కృష్ణ పిళ్ళైను కలుసుకున్న తరువాత వీఎస్ జీవితం పెద్ద మలుపు తిరిగింది. వీఎస్‌లోని సమర్ధతను, నిర్వహణా నైపుణ్యాలను గమనించిన కృష్ణపిళ్ళై కుట్టనాడ్‌లో భూస్వాముల చేతిలో భయంకర దోపిడికి గురవుతున్న వ్యవసాయ కార్మికుల మధ్య ఉంటూ వారిని సంఘటితం చేస్తూ, పార్టీని అభివృద్ధిపరిచే పని అప్పగించారు. 1943లో కోజికోడ్‌లో జరిగిన కమ్యూనిస్టు పార్టీ మహాసభలో అలప్పుజ నుంచి ప్రతినిధిగా పాల్గొన్నారు. ట్రావెన్కోర్ దివాన్ సీపీ రామస్వామి అయ్యర్‌కు వ్యతిరేకంగా పున్నప్రవాయలార్ తిరుగుబాటు సమయంలో పార్టీ ఆదేశాల మేరకు అజ్ఞాతంలోకి వెళ్లారు. కొట్టాయంలోని పూంజార్‌లో వుండగా ఆయనను అరెస్టు చేశారు. పోలీస్ కస్టడీలో చిత్ర హింసలకు గురి చేశారు. వీఎస్ చనిపోయాడనుకుని, ఆయన్ని అడవిలోకి తీసుకెళ్లి వదిలేసి పోలీసులు వెళ్లిపోయారు. కానీ ఆ తర్వాత ఆయన బతికే వున్నట్లు తేలడంతో కొట్టాయం ఆస్పత్రిలో చేర్చారు. ఆ ఘటన తరువాత రాజ్య ప్రేరేపిత ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగిన అన్ని పోరాటాల్లోను ఆయన చురుగ్గా పాల్గొన్నారు.1923 అక్టోబర్ 20న అలప్పుజా జిల్లాలో అయ్యన్ శంకరన్, అక్కమ్మ అలియాస్ కార్తియాని దంపతులకు రెండవ కుమారుడిగా వీఎస్ జన్మించారు. పున్నప్ర పరపూరు ప్రభుత్వ కళాశాలలో విద్యాభ్యాసం చేశారు. వీఎస్ బాల్యమంతా పేదరికంతో నిండిపోయింది. ఆయనకు నాలుగేండ్ల వయసులో తల్లి అక్కమ్మ మశూచితో మరణించారు. ఏడవ తరగతిలో ఉన్నప్పుడు తండ్రి కూడా మరణించారు. చదువు మధ్యలో ఆపేసి తన సోదరుని వస్త్ర దుకాణంలో సహాయకుడిగా చేరారు. తర్వాత ఆయన అలప్పుజలోని ఆస్పిన్‌వాల్ కాయిర్ కంపెనీల కార్మికుడిగా చేరారు. ఆ కంపెనీలో మూడేండ్లు పనిచేశారు. 1943 కోజికోడ్‌లో జరిగిన కమ్యూనిస్ట్ పార్టీ సమావేశంలో అలప్పుజ నుంచి పార్టీ ప్రతినిధిగా వీఎస్ పాల్గొన్నారు. పున్నప్రావాయలార్ పోరాటంలో పార్టీ సూచనలను అనుసరించి అజ్ఞాతంలోకి వెళ్లారు. కొట్టాయంలోని పూంజర్‌లో దాక్కున్నప్పుడు ఆయన్ని పోలీసులు అరెస్టు చేశారు. ఆయన్ని దారుణంగా కొట్టి, చనిపోయాడని భావించి అడవిలోకి విసిరేయడానికి తీసుకెళ్లారు. కానీ ఆయన బతికే ఉన్నారని తెలియడంతో కొట్టాయంలోని ఆస్పత్రిలో చేర్చారు. ఆస్పత్రి నుంచి బయటకు వచ్చాక వీఎస్ ప్రజా పోరాటాల్లో ముందు వరుసలో నిలిచారు. అవినీతి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా రాజీపడకుండా పోరాడారు. 1956 1956లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, 1957లో అలప్పుజ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1958లో జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1964లో అవిభక్త పార్టీ నుండి ఉద్భవించిన 32 మంది జాతీయ కౌన్సిల్ సభ్యుల్లో కేరళ నుంచి వచ్చిన ఏడుగురిలో వీఎస్ ఒకరు. 1964 కోల్‌కతాలో జరిగిన పార్టీ మహాసభలో ఆయన కేంద్ర కమిటీకి ఎన్నికయ్యారు.

2016 2021: చైర్మెన్, రాష్ట్ర పరిపాలనా సంస్కరణల కమిషన్ 2016లో అధికారంలోకి వచ్చిన ఎల్‌డీఎఫ్ ప్రభుత్వంలో పరిపాలనా సంస్కరణల కమిషన్ చైర్మెన్‌గా నియమితులయ్యారు.

1959: కమ్యూనిస్ట్ పార్టీ జాతీయ మండలి సభ్యుడు. అయ్యారు జాతీయ కౌన్సిల్ సమావేశం నుంచి బయటకు వచ్చిన తర్వాత సీపీఐ(ఎం) ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించారు. ఆ తర్వాత కేంద్ర కమిటీ సభ్యుడయ్యారు.

2011- 2016: ప్రతిపక్ష నాయకుడు.

20062011: ముఖ్యమంత్రి గా పని చేసారు ఇండియాచైనా యుద్ధం సమయంలో, వీఎస్‌ను చైనా గూఢచారిగా ముద్రవేసి దాదాపు ఏడాది పాటు జైలులో పెట్టారు.

19801991: మూడు సార్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శి.గా వున్నారు 1985లో పొలిట్‌బ్యూరో సభ్యుడయ్యారు. 2001 నుండి 2016 వరకు మలంపూజ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎన్నికయ్యారు.

1998 2001: లో ఎలిడీఎఫ్ కన్వీనర్ గా ఉన్నారు కేరళ ప్రజల ఆరాధ్యులు వీరు వీరి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుందాం జోహార్ అచ్యుతానందన్

కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా

ఒత్తిడిని దూరం చేసేలా టెలి మానస్ సేవలు సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్

చట్టం/పరకాల : ఈ మధ్యకాలంలో ఒత్తిడి కారణంగా హాస్టల్ పిల్లలతో ఆత్మహత్య లక్షణాలు పెరుగుతున్న సందర్భంగా ఇటీవల మన పరకాల మండలానికి చెందిన మలకపేట సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో జరిగిన సంఘటనని దృష్టిలో పెట్టుకొని ఈరోజు హాస్టల్ కి సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్ సందర్భించి ఒత్తిడికి గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, 14416 టెలి మానస్ సేవల గురించి వివరించారు. పిల్లలలో ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వారి టీచరుకు చెప్పవలసిందిగా సూచించారు. అనంతరం పిహెచ్సి డాక్టర్ దివ్య మాట్లాడుతూ ఆడపిల్లలు అమ్మ వారి స్వరూపమని అందరూ అమ్మ వారిలా ఉన్నతంగా ఆలోచించాలని చిన్నవాటికే అధైర్య పడవద్దు అని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్లె ధావకాన డాక్టర్ జ్యోతి, పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణకుమారి, టీచర్స్, ఏఎన్ఎం రజిత, హెచ్ ఏ శ్రీనివాస్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పడకండి రమాదేవి పరామర్శ

చట్టం, తానూర్ : నిర్మల్ జిల్లా తానురు మండల పరిధిలోని జౌల (బి) గ్రామానికి చెందిన కే నాగరావు పటేల్ వాళ్ళ కొడుకు కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందగా మంగళవారం బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు పడకండి రమాదేవి విషయం తెలుసుకొని నేరుగా బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శించి కుటుంబానికి గల కారణాలను తెలుసుకొని మృతుని చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యాన్ని అందించారు. మీకు ఎలాంటి సమస్య వచ్చినప్పుడు నేరుగా నాకు చరవాణి ద్వారా మాట్లాడవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గతంలో విద్యా వైద్య రంగంలో చేసిన పనులకు గాను మండలంలోని మీ గ్రామాన్ని కాకుండా నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై ఇప్పటికీ కూడా దృష్టి సారించి అభివృద్ధి లక్ష్యంగా తీరుస్తానని హామీ ఇచ్చారు వీరి వెంట పలువురు అభిమానులు గ్రామస్తులు బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు.

మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలి

చట్టం/ పరకాల : పరకాల మండల న్యాయ సేవా అధికార సంస్థ పర్కాల్ వారి ఆధ్వర్యంలో తేదీ 23 జూలై 2025 రోజున ఉదయం 11:30 గంటలకు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ కాంప్లెక్స్ పరకాల నందు మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. ఈ మెడికల్ క్యాంపులో భాగంగా కార్డియాలజిస్ట్ మరియు ఆర్థోపెడిక్ డాక్టర్లు వస్తున్నారు కావున అందరూ ఈ మెడికల్ క్యాంపును ఉపయోగించుకోగలరు అని మండల న్యాయ సేవ అధికార సంస్థ పర్కల్ టి. ప్రసాద్ కోరారు.

ప్రాథమిక పాఠశాలలో బోనాల జాతర

చట్టం, బోథ్ : సోనాల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని విద్యార్థినిలు, మహిళా ఉపాధ్యాయులు గ్రామదేవతలకు బోనాలు సమర్పించారు, పోతరాజు వేషధారణలో విద్యార్థులు అలరించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పుష్పల విద్యార్థులకు బోనాల విశిష్టత ను మరియు ఆషాడ మాసంలో గ్రామ దేవతలని మన ఇంటి ఆడబిడ్డలుగా భావించి బోనంతో పాటు సారెను సమర్పిస్తారని వివరించారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, భారతి, వరలక్ష్మి, పోషకులు తదితరులు పాల్గొన్నారు.

23న బంద్ విజయవంతం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల విజ్ఞప్తి

చట్టం, నిర్మల్ ప్రతినిధి : విద్యా రంగంలోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ నెల 23న పాఠశాలలు, ఇంటర్ కళాశాలల బంద్ నిర్వహించనున్నట్లు వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ప్రకటించింది. ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, పీడీఎస్యు, ఎఐడీఎస్ఓ, ఎఐఎస్బీ, ఎఐఎఫ్‌డిఎస్, ఎఐపీఎస్‌యు సంస్థల ఆధ్వర్యంలో బంద్ నిర్వహణకు అన్ని విద్యా సంస్థల యాజమాన్యాలు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. నిర్మల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులకు బంద్ నోటీసు అందజేశారు. విద్యార్థి సంఘాల ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులు ప్రభుత్వానికి కింది డిమాండ్‌స్‌ను కోరారు: విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డీఈఓ, లెక్చరర్, ప్రిన్సిపాల్ పోస్టులు భర్తీ చేయాలి అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు, హాస్టళ్లకు స్వంత భవనాలు నిర్మించాలి గురుకులాల సమయాన్ని శాస్త్రీయంగా మార్చాలి జాతీయ విద్యా విధానం (ఎన్ఇపీ 2020) ను రద్దు చేసి, తెలంగాణ అసెంబ్లీలో అమలు చేయవద్దని తీర్మానం చేయాలి పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు విడుదల చేయాలి మెస్, కాస్మొటిక్ ఛార్జీలు చెల్లించాలి బడ్జెట్ మరియు చిన్న ప్రైవేట్ విద్యాసంస్థలకు ఆర్థిక ప్రోత్సాహం కల్పించాలి ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కన్వీనర్ చిహెచ్ దిగంబర్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కైలాస్, పీడీఎస్‌యు జిల్లా అధ్యక్షుడు సింగారి వెంకటేష్ పాల్గొని ప్రకటన విడుదల చేశారు.

10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదు

చట్టం, పెద్దపల్లి ప్రతినిధి : పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్స్ లో పెద్దపల్లి నియోజకవర్గం వ్యాప్తంగా 4847 మందికి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో చాలా కాలం తర్వాత ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకొని, ఆఫీసుల చుట్టూ తిరిగి కాళ్ల చెప్పులు అరిగి అలిసిపోయారే తప్ప వారికి ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 4,847 కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని అందులో అనుసంధానం చేస్తూ 24 వేల 770 మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. అలాగే గతంలో ఉన్న రేషన్ కార్డులలో 10 వేల 715 మంది సభ్యులను జత చేయడం జరిగిందని, దీనితో నియోజకవర్గంలో మొత్తం 35 వేల 485 మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. అలాగే 3 వేల 289 రేషన్ కార్డు దరఖాస్తులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. కారు, ట్రాక్టర్ ఉందని రేషన్ కార్డు కోత పెట్టవద్దని, వారి ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని రేషన్ కార్డులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. గత టిఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడ ఎన్నికలు ఉంటే అక్కడ సంక్షేమ పథకాలు అమలు చేసిందని విమర్శించారు కాని ఎన్నికలతో సంబంధం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. ప్రజలు ఘటక తినే కాలంలో స్వర్గీయ ఎన్టీ రామారావు గారు రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశంలోని 29 రాష్ట్రాలలో, సన్నబియ్యం ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. గత యూపీఏ ప్రభుత్వంలో ప్రవేశ పెట్టిన ఆహార భద్రత, అంత్యోదయ, అన్నపూర్ణ కార్డులను, ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం తొలగిస్తూ వస్తుందని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు లబ్ధి చేకూరాలంటే మళ్ళీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని అన్నారు. అలాగే పెద్దపల్లి కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్లు మరియు డిఎస్ఓ, నియోజకవర్గంలోని పలువురు తహశీల్దార్లు మరియు పలు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ ప్రభుత్వం నీటి హక్కులను కాలరాస్తోంది: బిఆర్ఎస్వి నాయకులు

చట్టం వికారాబాద్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రానికి చట్టపరమైనంగా కలిగిన నీటి హక్కులను కాలరాస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే బనకచర్లపై ఏర్పాటు చేసిన కమిటీని రద్దు చేయాలని బిఆర్ఎస్వి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిశీలకులు శుభప్రద్ పటేల్ డిమాండ్ చేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ ఇన్‌చార్జులు, ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పాలమూరురంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేసి వికారాబాద్ జిల్లా రైతులకు సాగునీరు అందించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా చేపట్టిన పోలవరంబనకచర్ల లింకు ప్రాజెక్టును రద్దు చేయాలని, దీనికి గోదావరి, కృష్ణా నదుల యాజమాన్య బోర్డుల గానీ, కేంద్ర జల సంఘం గానీ అనుమతులు లేవని స్పష్టంచేశారు. చర్చలు జరగకుండా అక్రమంగా నిర్మాణం చేపట్టడం రాష్ట్ర హక్కుల ఉల్లంఘన అని అన్నారు. పునర్విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఏపీ సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఈ అక్రమ ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. వికారాబాద్ రైతులకు సాగునీరు అందించకపోతే, రైతులతో కలిసి తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

రైతులతో అవగాహన సదస్సు నిర్వహించిన విద్యుత్ శాఖ

చట్టం న్యూస్ మోస్రా : నిజామాబాద్ జిల్లా మోస్ర మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ అధికారులు రైతు పొలం బాట కార్యక్రమంలో భాగంగా మోస్రా మరియు మోస్రా మండల పరిధిలోని గ్రామ రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డి ఈ డివిజనల్ ఇంజనీర్ మొహమ్మద్ ముక్తార్ బోధన్ మాట్లాడుతూ, రైతులు ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను మరియు విద్యుత్తు పొదుపు, కెపాసిటర్లు అమర్చడం వలన కలిగే లాభాలను వివరించారు, అలాగే కాలి పోయిన ట్రాన్స్ ఫార్మర్లు, తెగిపడిన విద్యుత్ వైర్లు, లూస్ లైన్లు, వంగిన స్తంభాలు మరియు విరిగిన స్తంభాలు,చెట్టుకొమ్మలు తగలడం వంటి వివరాలు తెలిపితే,తగిన చర్యలు తీసుకుంటామని,వాటిపై రైతులకు అవగాహన కల్పించారు నాణ్యమైన విద్యుత్ పరికరాలు వాడాలని కోరారు. అలాగే రైతులు 5 ఎచ్ పి మోటార్ల శాంక్షన్ ఉండి 7.5 ఎచ్ పి, లేదా 10 ఎచ్ పి మోటార్లు వాడుచున్నట్లయితే, అదనపు రుసుము చెల్లించకుండానే, ఒక అంగీకార పత్రము సంబంధిత ఏ ఈ కి రాసి ఇచ్చినట్లయితే అదనపు లోడ్ మంజూరు చేసి, క్రమబద్ధికరణ చేయబడునని, అవసరమైన చోట అదనపు ట్రాన్స్ ఫార్మర్ కూడా ఏర్పాటు చేస్తామని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు ఏవైనా విద్యుత్తు సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కాల్ చేసి తమ సమస్యలను తెలుపగలరని కోరారు ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో డి ఈ ముక్తర్, ఏడి కె నాగేష్ కుమార్, ఏఈ గోపి, సబ్ ఇంజనీర్ కమర్, ఎల్ఐ సక్రం, లైన్మెన్ గంగాధర్ గౌడ్, పవన్ కుమార్ విద్యుత్ శాఖ సిబ్బంది పిట్ల శ్రీకాంత్, బి అశోక్,చందు,నారాయణ, అంబర్ సింగ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

జాఫర్పూర్ గ్రామంలో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం అవగాహన

చట్టం, నిర్మల్ ప్రతినిధి : సోన్ మండలం జాఫ్రాపూర్ గ్రామంలో ప్రజలకు ఎన్డీఆర్ఎఫ్ బృందం ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణ పై అవగాహన కల్పించారు. కమాండెంట్ అమర్ ప్రతాప్ సింగ్ నేతృత్వంలోని బృందం అకాల వర్షాలు సంభవించినపుడు, ఇతర ప్రమాదాలు, విపత్కర సమయాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, తీసుకోవాల్సిన రక్షణ చర్యలు, ప్రాణ రక్షణ, తదితర అంశాలపై మాక్ డ్రిల్ రూపంలో అవగాహన కల్పించారు. అనంతరం శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సోన్ ఎంపిడివో, డిప్యూటీ తహసిల్దార్, ఆర్ఐ, గ్రామస్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాలశక్తి ద్వారా విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

చట్టం, నిర్మల్ ప్రతినిధి : నిర్మల్ గ్రామీణ మండలం రత్నపూర్ కాండ్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు రామ్ గోపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్డిఎం మాట్లాడుతూ, విద్యార్థులంతా పాఠశాల స్థాయి నుంచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థను అర్థం చేసుకోవడం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, పొదుపు, తదితర బ్యాంకింగ్ కార్యకలాపాలు అన్ని ఆర్థిక అక్షరాస్యతకు సంబంధించినవేనని అన్నారు. బ్యాంకింగ్ కార్యకలాపాకు వినియోగించే వివిధ రకాల ఫారములను గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల కుటుంబాల నిత్యజీవితంలో అవసరమగు పంట, విద్య, గృహ, వాహన, తదితర రుణాల వివరాలను అర్థమయ్యేలా విద్యార్థులకు చెప్పారు. విద్యార్థులకు పొదుపుపై అవగాహన కల్పిస్తూ భవిష్యత్తు కోసం ఆర్థికంగా ఇప్పటి నుంచే స్థిరమైన ప్రణాళికతో సన్నద్ధంగా ఉండాలన్నారు. చిన్నచిన్న పొదుపులను అలవాటు చేసుకోవాలని సూచించారు. నేటి సాంకేతిక యుగంలో ఎన్నో ఆర్థిక నేరాలు జరుగుతున్నాయని వాటిపట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకు రుణాలు పొందుటలో కీలకపాత్ర వహించే సిబిల్ స్కోర్ విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

చట్టం, భైంసా : స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం గా పని చేయాలని భైంసా మండల ఎన్నికల ఇంచార్జి చిన్నారెడ్డి, మండల ఎన్నికల కన్వీనర్ లక్ష్మన్ పటేల్ అన్నారు. మండల అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి అధ్యక్షతన మంగళవారం ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీ లో ఏర్పాటు చేసిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశానికి వారు ముఖ్య అతిథులు గా హాజరై వారు మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమలను ప్రజలకు వివరించాలన్నారు. ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ 20 నెలలు కాలం లో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ ఎం. పి. పి. అబ్దుల్ రజాక్, సొలంకి భీమ్ రావ్, బాజీరావ్ పటేల్, మాజీ సర్పంచ్ అప్పాల రాకేష్, మాట్లాడుతూ ఐక్యంగా ఉండి గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాల యాపన చేస్తుందని ఎన్నికల్లో వారికి గుణ పాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మూడో నియోజకవర్గ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పేలుడు పదార్థాలపై టాస్క్‌

సాక్షి రిపోర్టర్‌ను పరామర్శించి న ఎమ్మెల్యే

చట్టం, ముధోల్ : మండల కేంద్రంలోని సాక్షి రిపోర్టర్ గంట మురళి గౌడ్ మాతృమూర్తి ఇటీవలే రాజవ్వ అనారోగ్యం కారణం తో మృతి చెందింది. దీంతో మంగళవారం ఎమ్మెల్యే రామారావు పటేల్ వారి కుటుంబ స భ్యులను పరామర్శించి మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కష్ట సమయం లోనే ధైర్యంగా ఉండాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ జడ్పి టిసి లక్ష్మీ నర్సాగౌడ్, మండల బీజేపీఅధ్యక్షులు కోరి పోతన్న, పీఎసీఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శ న్, నాయకులు తాటివార్ రమేష్, ధర్మపురి శ్రీనివాస్, సప్పటోళ్ల పోతన్న, మోహన్ యాదవ్ తో పాటు తదితరులున్నారు.

నకిలీ బంగారంతో మోసం – ఇద్దరు నిందితులు అరెస్ట్

చట్టం, నిర్మల్ ప్రతినిధి : నెల్లూరు జిల్లా సంగం మండలం రాళ్లచెలిక గ్రామానికి చెందిన కర్రెద్దుల మల్యాద్రి అతని భార్య కర్రెద్దుల సుభాషిని మల్యాద్రి ఇద్దరూ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. తమ ఆదాయం సరిపోవడం లేదని భావించిన వారు, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించి జల్సాలు చేసేందుకు కుట్రకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో నకిలీ బంగారాన్ని గుండ్ల రూపంలో తయారు చేయించి, నిజమైన బంగారం అని నమ్మబలికి సోన్ మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన పలువురి దగ్గర భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసారు. అనంతరం వారు పరారయ్యారు. సమాచారం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల ఆదేశాను సారం సోన్ సిఐ జి.గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో, సోన్ ఎస్ఐ కె. గోపీ, లక్ష్మణాచందా ఎస్ఐ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్ లు, ఒక బృందంగా ఏర్పడి నిందితులను చాకచక్యంగా పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వీరితో పాటు రాజు, భీమన్న, కీర్తన, సంధ్య, లతీఫ్ తదితరులు సాంకేతిక సహకారం అందించారు. ఈ సందర్భంగా నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన మాట్లాడుతూ... ఎవరైన తక్కువ ధరకు బంగారం ఇస్తామంటే నమ్మి మోసపోవద్దు అని, ప్రజలు ఇలాంటి విషయాల్లో చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిందితుల నుండి స్వాధీన పరుచుకున్న వస్తువులు: నగదు: రూ. 20,000/ LG టెలివిజన్: విలువ రూ. 30,000/జిల్లా పోలీసులు స్వాధీనపరుచుకున్నారు ఇతర సామాగ్రి: రూ. 2,000/ విలువ

చనిపోయేంతవరకు స్పందించని రెవెన్యూ యంత్రాంగం ఎందుకు?

చట్టం, రామాయంపేట : రెవెన్యూ శాఖ సమస్యలపై స్పందించకపోవడం మరోసారి ప్రాణం తీసింది. నిన్న మృతి చెందిన అనిల్ మాదిగ భూ సమస్యలపై వరుసగా అధికారులను కలిసినా, ఫిర్యాదులు చేసినా యంత్రాంగం పట్టించుకోలేదు. సమస్యకు పరిష్కారం లేకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆయన ఆత్మహత్య చేసుకున్నట్టు తెలుస్తోంది. రెవెన్యూ శాఖ పేరు మాత్రం ఉందిగానీ, పట్టా భూములు, అసైన్ భూముల విషయంలో వాస్తవిక న్యాయం ఉండటం లేదన్న ఆరోపణలు ప్రజల్లో ఉన్నాయి. ఎవరెంత మొత్తం ఇస్తే అంత ప్రాధాన్యత ఇస్తున్న పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే తరహాలో సుత్తారు పల్లెలోనూ ఓ టీఆర్ఎస్ నాయకుడు సమస్య పరిష్కారం కోసం అధికారులను కలిశాడు. అయినా స్పందన లేకపోవడంతో చివరకు ఆయన ఆత్మహత్య చేసుకున్న సంఘటన మరిచిపోలేం. ఇలాంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ రెవెన్యూ యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టే ఉండడం శోచనీయమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇటీవలి రోజులలో రామాయంపేటలో రెవెన్యూ శాఖ పంపిన అనుచిత నోటీసులు కలకలం రేపాయి. రెండు కుల సంఘాలు పెద్ద ఎత్తున రెవెన్యూ ఆఫీసు ఎదుట ధర్నాకు దిగాయి. దీనివల్ల అధికారులలో అప్రమత్తత ఏర్పడి రెండు రోజుల్లో సమస్య పరిష్కరించడం గమనార్హం. ఈ నేపథ్యంలో, రెవెన్యూ శాఖ తీరును సమగ్రంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి

చట్టం మెదక్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని టిపిసిసి కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని మాసాయిపేట మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి నాయకులు పర్యటించారు. పలు గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని మోసం చేసిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి సొంత ఇంటి కల నెరవేరుస్తున్నట్టు తెలిపారు. ఆర్థిక లోటు ఉన్నప్పటికీ సంక్షేమం ఒకవైపు, అభివృద్ధి మరోవైపు సాగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాసాయిపేట మండల అధ్యక్షుడు శ్రీకాంత్ నాగిరెడ్డి, మాజీ ఎంపిటిసి సిద్ధిరాములు గౌడ్, పిఎసిఎస్సి డైరెక్టర్ ఊదండపురం నర్సింలు, గ్రామ అధ్యక్షుడు గుండారం శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ ఊదండపురం నాగరాజు,శంకర్,వెంకటేష్,శీను, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయునికి సన్మానం

చట్టం ఆర్మూర్: నిజామాబాద్ జిల్లా కేంద్రంలోనీ నూతన అంబేద్కర్ భవనంలో సోమవారం రాత్రి మహాకవి డా. దాశరథి కృష్ణమాచార్య శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన బాల్కొండ ఉన్నత పాఠశాలకు చెందిన విశ్రాంత తెలుగు పండిత్, గతంలో జిల్లా పరీక్షల నిర్వహణ తెలుగు విభాగంలో వింజామర వెంకట నరసయ్య, విశిష్ట సేవలకు గాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్పర్సన్ గద్దర్ వెన్నెల, డీఈవో అశోక్, డిసిసిబి సెక్రెటరీ సీతయ్య, ప్రొఫెసర్ కనకయ్య, జయంతి నిర్వహణ కమిటీ సభ్యులు కోనేరు సాయికుమార్, సిర్ప లింగం తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వేదికపై ఎల్లారెడ్డి డిగ్రీ కళాశాల ప్రతిభా ప్రదర్శన

చట్టం, ఎల్లారెడ్డి : తెలుగు సాహిత్యంలో విప్లవాత్మక కవిత్వానికి నిలయమైన మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి సందర్భంగా, హైదరాబాదులోని ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారు ఒకరోజు జాతీయ సదస్సును ఘనంగా నిర్వహించారు. దాశరథి కవిత్వంలో తెలంగాణ ఆత్మ అనే ఆధారంగా జరిగిన ఈ సాహిత్య గోష్టిలో, రాష్ట్ర నలుమూలల నుండి ప్రముఖ కవులు, విమర్శకులు, సాహిత్యాభిమాని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖాధ్యక్షులు, కవి, రచయిత, అసోసియేట్ ప్రొఫెసర్ డా. వి. శంకరయ్య ముఖ్య అతిథిగా హాజరై, అగ్నిధార దాశరథి అంతరంగం అనే అంశంపై విశ్లేషణాత్మకంగా ప్రసంగించారు. ఆయన దాశరథి రచించిన యాత్రాస్మృతి కావ్యంను ఆసక్తికరంగా విశ్లేషిస్తూ, అది కేవలం ఒక యాత్ర వర్ణన మాత్రమే కాక, దాశరథి వ్యక్తిత్వాన్ని, ఉద్యమ చైతన్యాన్ని ప్రతిబింబించే ఆత్మకథగా పేర్కొన్నారు. దాశరథి కవిత్వం లో తెలంగాణ చైతన్యం, ప్రజల బాధలు, ఉద్యమ స్ఫూర్తి ప్రగాఢంగా కలసి ఉంటాయి. ఆయన రచనలు చదివిన ప్రతి పాఠకుడిలో స్ఫూర్తి రగిలేలా ఉంటాయి. అగ్నిధార వంటి పదాలు కేవలం అలంకారాలు కాదు, ప్రజల గుండె చప్పుడు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఈ. లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. చంద్రకాంత్, అధ్యాపకులు శివకుమార్, ఇతర సిబ్బంది డా. వి. శంకరయ్యను అభినందించారు. వారి ప్రతిభ, విశ్లేషణ సామర్థ్యం పై ప్రశంసలు కురిపించారు. ఈ జాతీయ సదస్సు విద్యార్థులకి సాహిత్యమంటే ఏమిటో, ప్రజాసాహిత్యం పాత్ర ఏంటో తెలియజెప్పే దిశగా జరిగిందని పాల్గొన్నవారు భావ వ్యక్తం చేశారు.

నేడు మెదక్ ఆర్టీసీ బస్ స్టేషన్ లో సంబురాలు

చట్టం మెదక్ ప్రతినిధి : మహాలక్ష్మి పథకంలో భాగంగా జిల్లా కి సంబందించి.ఇప్పటి వరకు ఆర్టీసీ లో మహిళలు ఉచితంగా ప్రయాణం. ఈ పథకం సమర్థవంతంగా అమలు పై కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 2023 డిసెంబర్ 9వ తేదీ నుండి విజయవంతంగా అమలవుతోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని. బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో సంబరాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.

నేడు ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- యు ఎస్ ఎఫ్ ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గుడికందుల రవి

చట్టం సిద్దిపేట ప్రతినిధి : మంగళవారం రోజున భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యు ఎస్ ఎఫ్ ఐ) సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలు జూనియర్ కళాశాలలో నేడు జరగబోయే ఛలో కలెక్టరేట్ పోస్టర్ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యుఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గుడికందుల రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈ నెల 23న ఛలో సెక్రటేరియట్ ను నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. గత ప్రభుత్వం విద్యార్థి,ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకోడం కారణంగా అధికారాన్ని కోల్పోయింది. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు లేకుండా చూస్తామని చెప్పి పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన *ఫీజు బకాయిలను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామని,విద్య రంగానికి 15% నిధులు కేటాయిస్తామని,నిరుద్యోగ సమస్య తీరుస్తామని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 16 నెలలు కావొస్తున్న కూడ ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయకపొగా కనీసం విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక సమీక్షా కూడా నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు సరికాదని అన్నారు.ప్రభుత్వ విద్యను నీరు కార్చుతూ, ప్రవేట్, కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ విచ్చలవిడిగా ప్రవేట్ యూనివర్సిటీలకు అనుమతులిస్తూ పేద, మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేయడానికి పూనుకుంటుందనీ అన్నారు .ప్రజా పాలనా అని మాటల్లో చెపుతూ,ఆచరణలో అప్రజాస్వామ్య పాలనా కొనసాగుతుందన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి ప్రశ్నించే వారిపైన అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. ఒకవైపు ధనిక రాష్ట్రం అంటూనే మరో వైపు ఖజానా ఖాళీగా ఉందని మాట్లాడుతున్న తీరు చేతగాని తనానికి నిదర్శనమన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు పూర్తి కావస్తున్న ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటికీ మౌలిక సదుపాయాలు, పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మరోవైపు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్టగొడుగుల్లాగా పుట్టుకు వస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాలను తాగుతూన్నాయని అన్నారు. కనీసం నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థుల నుండి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తింపు లేకుండా రాష్ట్రంలో అనేక ప్రైవేట్ విద్యా సంస్థలు నడుస్తున్నాయని వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హమని అన్నారు. తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్, ఇతర బకాయిలు, విద్య రంగంలో ఉన్నా అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ, ఫీజు నియంత్రణ చట్టం తీసుకరావాలని, విద్యార్థులందరికి ఉచిత బస్ పాసులు ఇవ్వాలని, జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ డిమాండ్ చేస్తూ, యు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో రేపు నిర్వహించే చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ నాయకులు హేమంత్, రాకేష్, సన్నీ, శేఖర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మల్లారం హైస్కూల్‌లో 5 వేల సీడ్ బాల్స్ తయారీ: పర్యావరణ పరిరక్షణకు విద్యార్థుల కృషి

చట్టం నిజామాబాద్ : అడవి జంతువులు అడవిలోనే స్వేచ్ఛగా జీవించడానికి, పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి ఈరోజు మల్లారం జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్‌లో విద్యార్థులు 5 వేల సీడ్ బాల్స్‌ను తయారు చేశారు. సిరివెన్నెల గ్రీన్ సొసైటీ వ్యవస్థాపకులు రావుట్ల జనార్దన్ ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు సీడ్ బాల్స్ తయారీ విధానం, వాటి ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా రావుట్ల జనార్దన్ మాట్లాడుతూ పెరిగిపోతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి, అడవులను కాపాడుకోవాల్సిన అవశ్యకతను నొక్కి చెప్పారు. సీడ్ బాల్స్ ద్వారా మొక్కలను నాటడం వల్ల అడవుల విస్తీర్ణం పెరుగుతుందని, ఇది పర్యావరణ సమతుల్యతకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. అడవులు ఉంటేనే వన్యప్రాణులకు ఆవాసం లభిస్తుందని, తద్వారా అవి జనావాసాల్లోకి రాకుండా ఉంటాయని వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పర్యావరణం పట్ల అవగాహన పెంచుకోవాలని, మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే నేటి నుండే పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి. ప్రసాద్, కె. ప్రసాద్, యాదగిరి, భూమా గౌడ్, క్రాంతి, మాధురి తో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సీడ్ బాల్స్ తయారీలో పాలుపంచుకున్నారు. పర్యావరణ పరిరక్షణ పట్ల విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడింది.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి: సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్

నిజామాబాద్ జిల్లా అభివృద్ధిపై నిర్లక్ష్యం

చట్టం నిజామాబాద్ : రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ ఆరోపించారు. మంగళవారం నిజామాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర సవతి తల్లి ప్రేమ కనపరుస్తుండటంతో రాష్ట్ర ప్రజలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. అబ్బాస్ మాట్లాడుతూ ప్రధానంగా నీటి వనరుల వినియోగంలో రాష్ట్రాల మధ్య విభేదాలు రాకుండా పరిష్కరించాలని, తెలంగాణ రాష్ట్రానికి ప్రాజెక్టుల నిర్మాణంలో జాతీయ హోదాను కల్పించాలని పది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి విన్నవించుకున్నా, జాతీయ హోదాను కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. అనేక వివాదాస్పద అంశాలలో కేంద్రం జోక్యం చేసుకోకపోవడంతో సమస్యలు పరిష్కారం కాకుండా కాలయాపన జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. నీటి వినియోగంపై, రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం చొరవ చూపాలని అబ్బాస్ డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీ అయిన విమానాశ్రయం నిర్మాణానికి సంబంధించి భూసేకరణ జరిగినప్పటికీ అది ఇంతవరకు కార్యరూపం దాల్చలేదని గుర్తు చేశారు. నిజామాబాద్, ఆదిలాబాద్ నుండి పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైనప్పటికీ, నిజామాబాద్ టు ఆదిలాబాద్ కానీ, బోధన్ టు బీదర్ రైల్వే లైన్ ఏర్పాట్లలో చొరవ చూపకపోవడంతో జిల్లా అభివృద్ధిలో వెనుకబడుతోందని ఆయన అన్నారు. అదేవిధంగా హైదరాబాద్ రైల్వే మెట్రో లైన్ విస్తరణకు కావలసిన నిధులను సమీకరించడంలో కేంద్రం వెనుకబడిందని ఆయన విమర్శించారు.

ప్రజలు ఉద్యమించడానికి సన్నద్ధం కావాలి

ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు జరపడంలో నిధుల కొరత సాకుతో కాలయాపన చేయటం సరైనది కాదని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించడానికి సన్నద్ధం కావాలని అబ్బాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, వెంకటేష్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దాశరథి శతజయంతి ఉత్సవాలు

చట్టం నిజామాబాద్: మహాకవి డాక్టర్ దాశరథి కృష్ణమాచార్య శతజయంతి ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో తెలుగు యూనివర్సిటీలో జరిగిన అగ్నిశిఖ కవితా సంకలనం ఆవిష్కరణ, దాశరథి శతజయంతి ఉత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం ఆ చల్లని సముద్ర గర్భం దాచిన బడబానలమెంతో నృత్య ప్రదర్శనతో ప్రారంభమైంది.

ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు

కవిత మాట్లాడుతూ దాశరథి శత జయంతి ఉత్సవాలను ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని గత సంవత్సర కాలం నుంచి తెలంగాణ జాగృతి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తోందని గుర్తు చేశారు. శంఖంలో పోస్తేనే తీర్థం అవుతుందని ప్రభుత్వాన్ని తెలంగాణ జాగృతి డిమాండ్ చేసినప్పటికీ, దాశరథి ఉత్సవాలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించకపోవడం, దాశరథికి ఈ ప్రభుత్వం సరైన గౌరవం ఇవ్వలేదని బాధగా ఉందని అన్నారు. తమ వంతు కర్తవ్యంగా దాశరథిని గౌరవించుకోవాలని భావించి, తెలంగాణ జాగృతి ఒక ఉద్యమ సంస్థగా, సాంస్కృతిక నేపథ్యాన్ని పరిరక్షించే సంస్థగా ఈ సభను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. నిజామాబాద్‌లో దాశరథి విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, ఆయన పనిని అర్థం చేసుకొని కార్యరూపం దాల్చిన వారిని ఆహ్వానించామని అన్నారు. సుదీర్ఘకాలం పాటు జర్నలిస్ట్‌గా ఉన్న కె. శ్రీనివాస్‌ని విశిష్ట అతిథిగా ఆహ్వానించడం ఆనందంగా ఉందని, దాశరథి సొంత బిడ్డ లక్ష్మణ్ ఈ వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమని పేర్కొన్నారు. చిన్న కోడూరులో జన్మించి పెద్ద గుండె కలిగిన వ్యక్తి దాశరథి అని కవిత ప్రశంసించారు. ప్రజాస్వామ్యంలో మనం ఉన్నప్పటికీ, ఒకప్పుడు రాచరిక పాలనలో గొంతులు కోసే కర్కోటక పాలన ఉండేదని, అలాంటి సమయంలో చిన్న గూడూరులో జరుగుతున్న అన్యాయాన్ని దాశరథి ఎదిరించారని గుర్తు చేశారు. అన్యాయాన్ని ఎదిరిస్తున్న దాశరథిని ఆ ఊరు నుంచి వెలివేసినా, ఖమ్మం వెళ్లి తలదాచుకున్నా ఆనాడు హైదరాబాద్ స్టేట్‌గా ఉన్న రాష్ట్రం మొత్తం జరుగుతున్న అన్యాయాన్ని ధైర్యంగా ఎదిరించి, నిజాం రాజును ప్రతిఘటించి ప్రజల్లో చైతన్యం నింపిన వాడు దాశరథి అని కొనియాడారు.

కబడ్డీ జాతీయ స్థాయి పోటీలకు తాడ్వాయి వాసి ఎంపిక..

చట్టం ప్రతినిధి కామారెడ్డి : క్రీడాకారులకు నిలయంగా పేరుగాంచిన తాడ్వాయి నుంచి మరో క్రీడాకారుడు జాతీయ స్థాయిలో సత్తా చాటడానికి సిద్ధమయ్యాడు. పట్టుదల, నిరంతర సాధనతో కబడ్డీలో తనదైన ముద్ర వేసుకున్న నవీన్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున జాతీయ స్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించనున్నాడు. నవీన్ కబడ్డీ ప్రస్థానం తాడ్వాయిలోని స్థానిక మైదానాల నుంచే ప్రారంభమైంది. అతని అద్భుతమైన రైడింగ్, పటిష్టమైన డిఫెండింగ్ నైపుణ్యాలతో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇటీవల సీనియర్ విభాగంలో నిజామాబాదు జిల్లా ఆర్మూర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్లో అతని ప్రదర్శన అత్యుత్తమంగా ఉండటంతో, జాతీయ జట్టు ఎంపిక కమిటీ దృష్టిని ఆకర్షించాడు. ఈ నెల జూలై 25 నుండి 27 వరకు చండీగఢ్ జరగనున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో నవీన్ తెలంగాణ జట్టులో కీలక సభ్యుడిగా బరిలోకి దిగనున్నాడు. దీంతో తాడ్వాయి గ్రామం నుంచి జాతీయ స్థాయికి ఎదగడం పట్ల నవీన్ కుటుంబ సభ్యులు, స్నేహితులు,కోచ్లు అనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. నవీన్ యాదవ్ జాతీయ స్థాయిలో అద్భుతంగా రాణించి, మరిన్ని విజయాలు సాధించాలని తాడ్వాయి ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. అతని విజయం స్థానిక యువ క్రీడాకారులకు గొప్ప స్ఫూర్తినిస్తుందనడంలో సందేహం లేదు.

మహిళ డిగ్రీ కళాశాలలో వైభవంగా బోనాలు

చట్టం ఆర్మూర్ : ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ ప్రత్యేక ఆషాఢ మాసం బోనాల పండుగ వేడుకను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అమ్మవారు వేషధారణతో దర్శనమిచ్చారు. పోతరాజు వేషాలు వేసి విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు. అధ్యాపకులు, విద్యార్థులు కళాశాలలోని సిబ్బంది మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొని బోనాలు పండగను భక్తి శ్రద్ధలతో జరిపి అమ్మవారికి బోనం సమర్పించారు. ఇంత మంచి సాంస్కృతిక కార్యక్రమం కళాశాలలో చేయటం విద్యార్థులందరికీ ఎంతో సంతోషాన్ని, నూతన విద్యార్థులకు ఉత్సాహాన్ని ఇచ్చింది అంటూ కళాశాల ప్రిన్సిపల్ డా.ఎస్.చంద్రిక తెలిపారు. సాంస్కృతిక పరమైన వేషధారణలో ఉన్న విద్యార్థుల నైపుణ్యాన్ని ఆమె కొనియాడారు. తెలంగాణ ప్రజల ప్రత్యేకతను చాటే బోనాలు పండుగ జరపటం విద్యార్థ

ఎంఈఓ ను సస్పెండ్ చేయాలి....

చట్టం ప్రతినిధి కామారెడ్డి : కామారెడ్డి మండల విద్యా శాఖ అధికారి ఎల్లయ్య ను వెంటనే సస్పెండ్ చేయాలని భారతీయ విద్యార్థి మోర్చా జిల్లా కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం బీవీఎం విద్యార్థి సంఘం నాయకులు సమావేశంలో మాట్లాడారు ఈ సందర్భంగా ఆర్బాస్ ఖాన్ ,బుల్లెట్ మాట్లాడుతూ నిబంధనలు విరుద్ధంగా తను మాచారెడ్డి ఇంచార్జ్ గా ఉన్నపుడు రేకుల షెడ్ కి కనీస మౌలిక సదుపాయాల లేకుండానే పాఠశాల ను సందర్శించకుండా నే ప్రవేటు పాఠశాలకు అనుమతి ఇవ్వడం జరిగింది.దీని పైన జిల్లా విద్యా శాఖ అధికారికి ఫిర్యాదు చేయడం తో వెంటనే పాఠశాల పై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ ఆదేశాలు జారీ చేశారు. కానీ ప్రవేట్ పాఠశాల దగ్గర డబ్బులు తీసుకొని ఇష్టానుసారంగా పర్మిషన్ ఇవ్వడం జరిగింది అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను వారి కోరిన పాఠశాలలో పోస్టింగ్ కావాలంటే వాళ్ళు ఇచ్చే మాములుతో డిప్టేషన్ వేయడం జరిగింది అని చెప్పారు.ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై ఫిర్యాదు చేస్తే పట్టించుకోకుండా వారికి వత్తస్సు పలుకుతున్నారు అని ఆరోపించారు. గర్గుల్ పాఠశాలలో టీచర్లను పిల్లలను మానసికంగా ఒత్తిడి కి గురిచేస్తూ ఇబ్బందులు పెడుతున్నారు అని తెలిపారు. ఈ విషయమై పలుమార్లు ఎంఈఓ కు ఫిర్యాదు చేస్తే ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారికి డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి అని చెప్పారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఈఓ ఆదేశాలు జారీ చేసిన విచారణ చేపట్టకుండానే తప్పుడు రిపోర్ట్ రాసి పంపుతున్నారు అని తెలిపారు. ఎంఈఓపై గతంలోనే ఫిర్యాదు చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పుడైనా ఇలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఎంఈఓ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని ఆధారాలతో కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం తో పాటు విద్యాశాఖ కమిషనర్ కు కూడా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు శ్రావణ్, వంశీ,శ్యామ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ లబ్ధిదారు రెండో విడత మంజూరుకై చర్యలు

చట్టం ఆర్మూర్: ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెర్కిట్ 20వ వార్డులో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ మున్నుభాయ్ ఆద్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారి అహ్మది బేగం, రెండో విడత డబ్బుల మంజూరు కోసం ఫోటోలు తీయబడింది. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్నుభాయ్ మాట్లాడుతూ లబ్ధిదారీనికి నాలుగు విడతల్లో ఐదు లక్షలు డబ్బులు మంజూరు చేస్తారన్నారు. మొదటి విడతలో బేస్మెంట్ పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు. రెండో విడతలో గోడలు స్లాబ్ వరకు వేసిన తర్వాత లక్ష రూపాయలు మంజురవుతాయి. మూడో విడతలో స్లాబు వేసిన తరవాత రెండు లక్షలు మంజూరు అవుతాయి. నాలుగో విడతలో ఇందిరమ్మ కలర్ వేసిన తర్వాత లక్ష రూపాయలు మంజూరు అవుతాయి అన్నారు. మా వార్డులో ఇందిరమ్మ ఇళ్లకు సహాయం అందిస్తున్న ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శృతిలయ, వార్డు ఆఫీసర్ హేమంత్, అత్తర్ తదితరులు పాల్గొన్నారు.

మోస్రాలో ఆరె కటికే సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ

చట్టం మోస్రా : నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రంలోని ఆరె కటికే సంఘ ఏడవ వార్షిక బోనాల పండుగను సంఘ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని తమ కోరికలను అమ్మవారికి సమర్పించారు. ఈ పండుగ వల్ల పాడి పంటల అభివృద్ధితో పాటు ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలనే నమ్మకంతో పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తి మిర్కర్ మదన్, కొత్తి మిర్కర్ అశోక్, వర్ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్తి మిర్కర్ లక్ష్మణ్, కే హరి నారాయణ, కె లింగోజి (జర్నలిస్ట్), కే విజయ్ (మద్దోజి), కె విజయ్, కె మహేష్ (పృథ్వీరాజ్) పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పండుగ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

ప్రమాద భీమా పరిహారంగా 20 లక్షల చెక్కు అందజేత

చట్టం మెదక్ ప్రతినిధి : తెలంగాణ గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ పరిధిలో ఇన్సూరెన్స్ స్కీమ్స్ మీద లో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో గార్ల బ్రాంచ్ లో ఖాతా కలిగిఉండి 1000/ ప్రమాద భీమా చేసుకొని గత 9 నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన కట్టబోయిన వెంకటరత్నం తరుపున తన తండ్రి అయిన బిక్షం(నామిని) కి 20,00,000/(ఇరవై లక్షల రూపాయలు) చెక్కును తెలంగాణ గ్రామీణ బ్యాంకువరంగల్ రీజినల్ మేనేజర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సమావేశంలో ఏ జీ ఎం సర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేసుకోవాలి అని తెలియజేయడం జరిగింది.20 లక్షల చెక్కు అందుకున్న బిక్షం గార్ల బ్రాంచ్ మేనేజర్ కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ సమావేశంలో ఏ జీ ఎం సర్ చైతన్య కుమార్ మరియు నోడల్ అధికారి లావుడియా రాజు నాయక్ ,బ్రాంచ్ మేనేజర్, ఏ పి ఎంలింక్ సంస్థ నుండి శోభన్ మరియు రంజిత్ మరియు బ్యాంకు మిత్ర మంజుల మరియు మహిళ గ్రూప్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆగస్టు 1న కొడంగల్ కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక

చట్టం వికారాబాద్ ప్రతినిధి : ఆగస్టు 1న కొడంగల్ పట్టణానికి MRPS వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ రానున్నారు. ఈ నేపథ్యంలో నేడు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్షన్ హాల్‌లో MRPS, MSP మరియు అనుబంధ సంఘాల నాయకుల అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన MRPS జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రకాష్ మాదిగ, ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రామకృష్ణ మాదిగ (జిల్లా ఇంచార్జి) హాజరయ్యారు. ఈ సమావేశంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్ హామీ అంశంపై చర్చ జరిగింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా వికలాంగుల పెన్షన్‌ను ₹ 6,000కు, వృద్ధులు మరియు వితంతువుల చేయూత పెన్షన్‌ను ₹ 4,000కు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ హామీని వెంటనే అమలు చేయాలని, లేదంటే MRPS ఆధ్వర్యంలో గర్జన పోరాటం ముదిరి ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి ఏర్పడనుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో MRPS జిల్లా కాలేజీ ఇంచార్జి గట్టగాళ్ల ప్రశాంత్ మాదిగ, MSP జిల్లా అధ్యక్షులు పి. ఆనంద్ మాదిగ, MRPS జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ మాదిగతో పాటు వివిధ మండలాల ఇంచార్జీలు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన పోచారం కాసుల బాలరాజు

చట్టం మోస్రా : నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలోని CCD ఫంక్షన్ హాల్‌లో వర్ని, చందూర్, మోస్రా, రుద్రుర్, కోటగిరి, పోతంగల్ మండలాల రేషన్ కార్డు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాన్సువాడ శాసన సభ్యుడు మరియు రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు, నిజామాబాద్ అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మాహా లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఆనంతరం ఆయా మండలాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు.

వివరాలు ఇవే:

మోస్రా మండలంలో 33 మంది లబ్ధిదారులకు ₹33,05,280
వర్ని మండలంలో 17 మంది లబ్ధిదారులకు ₹17,01,971
పోతంగల్ మండలంలో 43 మంది లబ్ధిదారులకు ₹43,04,988
కోటగిరి మండలంలో 32 మంది లబ్ధిదారులకు ₹32,03,271
మొత్తంగా 125 మంది లబ్ధిదారులకు ₹1,25,14,500 విలువైన చెక్కులు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో ఉమ్మడి వర్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కుల్కర్ణి సురేష్ బాబా, కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హనుమంత్, వివిధ మండలాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

"ఘరానా మంత్రం".. విమాన మంత్రి

అతిపెద్ద అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై నిర్ధారిత సమాచారము కోసం యావత్తు దేశ సమాజం ఎదురుచూస్తోంది. తొలి రోజు జరిగిన అసంతృప్తి పార్లమెంట్ సమావేశంలో అహ్మదాబాద్ ఘటనతో పాటు పహల్ గామ్, ఆపరేషన్ సిందూర్ పై విపక్షాలు చర్చకు పొట్టుపట్టినా ఫలితం లేకుండా పోయింది. ఆందోళనల మధ్య సభలు వాయిదా పడ్డాయి. అహ్మదాబాద్ విమాన ప్రమాద కారణాలపై ఎన్నో అభిప్రాయాలు వచ్చాయి. విమానయాన సంస్థల పనితీరు, సర్వీసు, ప్రాధాన్యత అంశాలపై ఇప్పటికే మేధావులు, శాస్త్రజ్ఞులు, నిపుణులు విమర్శలు కురిపించారు. ఘటనలు జరిగినప్పుడల్లా నివేదికలు, దర్యాప్తులతోనే పరిష్కారం అంటూ సరిపెట్టుకునే పరిస్థితి మన దగ్గర ఉంది. దీనిలో ఎలాంటి ముందడుగు వేసే అవకాశం లేకుండా పోయింది. ఇంత పెద్ద విమాన ప్రమాదంపై కనీసం నిర్ధారణ లేకపోతే ఏ మాత్రం సబబు కాదు. ఘటనను మరిపించే ప్రయత్నాలు ముమ్మరం అవుతున్నాయి. విమాన ప్రమాద బాధితులు నివేదికలు, రిపోర్టుల ద్వారా వచ్చే సంతృప్తి, పరిష్కారం కోసం ఆశతో ఎదురుస్తున్నారు. ప్రాథమిక నివేదిక వచ్చింది, దర్యాప్తు పారదర్శకంగానే జరుగుతోందనీ.. ప్రమాదానికి గల కారణాలు తెలిసాయి అంటూ ఉదరగొట్టింద్రు. పార్లమెంటు సమావేశంలో తీరా చూస్తే శూన్యమైన సంతృప్తి మిగిలింది. ఇక పార్లమెంట్లో అహ్మదాబాద్ విమానా ప్రమాదంపై విపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్ర మంత్రి రామ్ నాయుడు చల్లబరిసే సమాధానాలు మాత్రమే చెప్పింద్రు. ప్రమాద ఘటనపై ప్రాథమిక నివేదిక వచ్చిందని.. దాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ఇంకా పూర్తి నివేదిక రావాల్సి ఉందని అన్నారు. సాంకేతికత అభివృద్ధి చెందుతున్న జన రేషన్లో విమాన ప్రమాదం పై విదేశీ మీడియా కొంతమంది ప్రచురించడం జరిగింది. విదేశీయులు ఉన్నప్పటికీ కూడా ఆయా వార్తల్లో ఎంతో కొంత భయానిక వాస్తవాలు కనిపించాయి. అయితే విమానమంత్రి మాత్రం సొంత అభిప్రాయాలు మాత్రమేనని దీనికి ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకూడదని కొట్టిపడేశారు. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై నిబంధనల ప్రకారమే దర్యాప్తు చేపట్టాం. అంతర్జాతీయ ప్రొటోకాల్ ప్రకారమే దర్యాప్తు చేస్తున్నామన్నారు. విదేశీ మీడియా లేవనెత్తిన అసత్య ప్రచారం సరికాదన్నారు. తుది నివేదికలో మరిన్ని వివరాలు తెలుస్తాయన్నారు. దెబ్బతిన్న బ్లాక్‌బాక్స్‌ను తొలిసారి డీకోడ్ చేయగలిగాం. విమానాశ్రయాల అభివృద్ధి, విస్తరణకు చర్యలు చేపట్టాం. సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. 90 శాతం వరకు పోస్టులు భర్తీ జరిగేలా చేస్తాం' అని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం.. ఇంధన సరఫరా నిలిపివేయడం వల్ల ప్రమాదం జరిగినట్లు కనిపిస్తోందని ప్రకటించింద్రు. పాఠశాల ప్రశ్నలకు సమాధానంగా ప్రమాద సమయంలో విమానంలో ఏం జరిగిందనే విషయం పూర్తి నివేదిక వచ్చిన తర్వాతే తెలుస్తుందని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. అప్పటి వరకు ప్రతిఒక్కరూ దర్యాప్తును గౌరవించాలని కోరారు. విపక్షాల గందరగోళంతో అంశాన్ని నిలుపుదల చేసింద్రు. విమాన మంత్రి రామ్మోహన్ నాయుడు స్టేట్మెంట్ తో అసంతృప్తికరమైన భావన మరింత పెరిగిందని చెప్పొచ్చు. విమాన ప్రమాద బాధితులతో పాటు దేశం మొత్తం ఆసక్తి సన్నగిల్లిపోయింది. ఎప్పటిలాగానే దర్యాప్తు చేస్తున్నాం, ప్రమాదాల కట్టడానికి చర్యలు తీసుకుంటున్నాం, పూర్తిస్థాయిలో ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామనీ రిపీట్ వ్యాఖ్యలే పార్లమెంట్లో విన్నాం. ప్రాథమిక నివేదికలో అంశాలు బయట పెట్టకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పూర్తి నివేదిక ఎప్పుడు వస్తుందో చెప్పలేని పరిస్థితి. విదేశీ పత్రికలలో వచ్చిన కథనాలు కొట్టిపడేశాం సరే... టెక్నాలజీ పనుల్లో మనం ఎంత మేరకు వేగవంతమైన ఫలితాన్ని అందిపుచ్చుకుంటున్నామన్న దానిపై ఎలాంటి భరోసా లేదని సాంకేతిక విజ్ఞులు, నిపుణులు, మేధావులు మండిపడుతున్నారు. పూర్తి ఫలితం వచ్చేనాటికి ఇంకా ఎన్ని ప్రమాదాలు చూడాల్సి వస్తుందోనని భావన కలుగుతోంది. ఇకనైనా దేశాన్ని మభ్య పెట్టకుండా.. మన విమానయాన సంస్థల నిర్లక్ష్యాన్ని దాచి పెట్టకుండా.. పూర్తి నివేదిక వచ్చాకనే పార్లమెంట్ లో ప్రజెంటేషన్ చేస్తామంటే సరిపోయేది కదా ? అన్నది యావత్తు దేశం మాట.

[పట్ట. హరి ప్రసాద్, జర్నలిస్ట్] { 8790843009 }

విడిసి ల ఆగడాలపై ప్రజా సంఘాలు ఆగ్రహం..

చట్టం ప్రతినిధి కామారెడ్డి : నిజామాబాద్ జిల్లాలో గ్రామ అభివృద్ధి కమిటీల చట్ట విరుద్ధ కార్యక్రమాలు, పెత్తందారి పోకడలు, సామాజిక బహిష్కరణలు, వెలివేతలపై ప్రజల జీవనానికి ఎదురవుతున్న ప్రమాదాలను ఎలా అరికట్టాలి అనేది ప్రజా సంఘాల బాధ్యుల నుండి జిల్లా న్యాయసేవ అధికార సంస్థ మంగళవారం అభిప్రాయ సేకరణ నిర్వహించింది. జిల్లాకోర్టు ప్రాంగణంలోని న్యాయసేవ సదన్ లో సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ రావు వివిధ ప్రజా సంఘాల నేతలతో సమావేశంలో గ్రామ అభివృద్ధి కమిటీల తీరుతెన్నులతో ప్రజాసమూహాలు పడుతున్న భాదలు, వారి జీవనానికి ఎదురవుతున్న ముప్పును ప్రముఖ సామాజిక కార్యకర్త, సీపీఐ (ఎమ్.ఎల్)మాస్ లైన్ నేత వి. ప్రభాకర్ విప్పి చెప్పారు. ప్రజలతో మమేకం కావలసిన విడిసి లు, ప్రజా వ్యతిరేక చర్యలకు ఒడిగడుతున్నాయని అన్నారు. చట్ట వ్యతిరేకంగా పని చేస్తున్న విడిసిలపై చట్టం ప్రకారమే చర్యలు ఉండాలని ఆయన విన్నవించారు. సీనియర్ న్యాయవాది బాస రాజేశ్వర్ సామాజిక సమతుల్యతను దెబ్బతీస్తున్న విడిసిల పనితీరు పెను ప్రమాదకరంగా మారిందని అన్నారు. విడిసి లలో అన్ని కులాల వ్యక్తులు ఉన్నారని, వారిలో మార్పుకు ప్రయత్నాలు చేయాలని మాజీ జడ్పిటిసి సావెల్ గంగాధర్ అభిప్రాయం వెలిబుచ్చారు. బంగారు సాయిలు మాట్లాడుతు విడిసి ల ఆధిపత్యంలో సమీదలు దళితులేనని అన్నారు. విడిసి ల అకృత్యాలకు మహిళలు ఎక్కువ మూల్యం చెల్లిస్తున్నారని, బలి అవుతున్నారని మహిళ నేత గుజ్జ రాజేశ్వరి పేర్కొన్నారు. సామాజిక కార్యకర్తలు పెద్ద వెంకట్రాములు, శంకర్, అల్గొట్ రవీందర్, నర్రా రామారావు తదితరు పలు ప్రజా సంఘాల అభిప్రాయాలు విని, సేకరించుకున్న సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ రావు అందరి సూచనలు అధ్యయనం చేసి ఒక నివేదికను తయారు చేసుకుని చట్టసమ్మతమైన పరిష్కారం దిశగా అడుగులు వేద్దామని అన్నారు. రౌండ్ టేబుల్ సమావేశానికి సందాన కర్తగా బార్ ప్రధాన కార్యదర్శి మాణిక్ రాజు వ్యవహరించారు.

నూతన రేషన్ కార్డులు పంపిణి

చట్టం, లింగంపేట్ : లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశానుసారం నూతన రేషన్ కార్డుల పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల కో ఆర్డినేషన్ కమిటి సభ్యులు మణిగిరి నాగరాజు తెలిపారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతు గత ప్రభుత్వం పదేళ్ల సమయంలో ఒక్క రేషన్ కార్డు కూడా నూతనంగా ఇవ్వలేదన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అలాగే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని అన్నారు. ప్రతి పేదోని సొంత ఇంటి కల ప్రభుత్వంలో నెరవేరుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ అశ్వక్ మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కలాలి అజయ్ గౌడ్ సీనియర్ నాయకులు, మాసుల శివకుమార్, మాసుల కృష్ణమూర్తి, ఆర్కారి ఆగమయ్య ,బండ రమేష్, కీసరి అజయ్, దాసరి శ్రీనివాస్, నిజ్జన నరేష్, పిట్ల వెంకటి, తలారి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

వానమ్మ వానమ్మ ఒకసారి వచ్చి పోవమ్మా

చట్టం, బాసర : నిర్మల్ జిల్లా బాసర పట్టణ కేంద్రంలోని గ్రామానికి చెందిన గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ తో పాటు సభ్యులు వివిధ కులాలకు చెందిన సంఘ పెద్దలు మహిళలు పురుషులు అందరూ సామూహికంగా కలిసి మంగళవారం గోదావరి నదికి చేరి గోదావరి జలాన్ని తెచ్చి గ్రామంలో గల మారెమ్మ పోచమ్మ లక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అంతకుముందు గంగజాలంతో అభిషేకం చేపట్టారు. ఆషాడ మాసంలో వర్షాకాలం వచ్చి నెల గడుస్తున్న కానీ వర్షాలు పడకపోవడంతో మంగళవారం గ్రామస్తులు కంకణం కట్టి అందరూ డప్పుల వాయిద్యాలతో భాజాభాజంతరుల మధ్య భక్తి భజన పాటలతో నృత్యాలు చేస్తూ గంగమ్మ ఒడికి చేరుకొని పవిత్ర గోదావరి నది నీరును తీసుకువచ్చి గంగ జలాన్ని గ్రామ దేవతలకు అభిషేకాలు చేశారు. అనంతరం కొందరు రైతులు మాట్లాడుతూ... ఇటీవల వేసిన సోయా,పత్తి వివిధ రకాల పంటలు ఎండిపోయే స్థితికి రావడంతో రైతులు ఆందోళన వర్షాలు లేక ఆందోళన చెందుతున్నారు. ముందుగా భాజా భజంత్రీలతో గంగమ్మ తల్లిని వేడుకుంటూ గోదావరి నది నీటి కోసం రైతులు బయలుదేరి వెళ్లారు.అనంతరం నదిలో పుణ్యాస్నానాలు చేసి నది తీరనగల శివాలయంలో గోదావరి నీటితో జలాభిషేకం చేసి రైతులు తమ మొక్కులను చెల్లించుకున్నారు. వరుణుడు ముఖం చాటేయ్యడం వల్ల రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ఇలా చేస్తే వర్షాలు పడతాయని తమ నమ్మకమని గత పూర్వైభవాన్ని చాటుకున్నారు అని తెలిపారు. ముఖ్యంగా గ్రామంలో గల గంగపుత్రులు తమ వలలతో బెలూన్లు కట్టి ప్రత్యేక ఆకర్షణతో నృత్యాలు చేయగా అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విడిసి చైర్మన్లు మహిళలు మహా మంగళ హారతులు తీసుకొని పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జీవనజ్యోతి నూతన మహిళా కమిటీకి సన్మానం

చట్టం పెద్దపల్లి : జూలపల్లి మండల కేంద్రంలో మహిళా హక్కుల సాధనకై, మహిళా నాయకుల బృందం జీవనజ్యోతి అనే నూతన మహిళా సంఘం కమిటీని ఏర్పాటు చేసి ఆవుల నీలమ్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ హాజరై మాట్లాడుతూ... మహిళా హక్కుల సాధనకై, వారికి అండగా నిలిచిన ఈ కమిటీ, వారు ఎదుర్కొంటున్న అన్యాయాలు, అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడటానికి సిద్ధంగా ఉండి భవిష్యత్తులో, జూలపల్లి గ్రామంలో ఏ మహిళ అయినా వరకట్న వేధింపులు, గృహ నిర్బంధం లేదా గృహ హింస ద్వారా, తల్లిదండ్రులకి భోజనం పెట్టలేక ఇబ్బంది పెడుతున్నా, నిరుపేదలకు న్యాయ సహాయానికి వారి సమస్యల పరిష్కారానికి, వారు ఎదుర్కొంటున్న అన్యాయాలు, మోసాలకు బలైపోతున్న మహిళా సమాజానికి అండగా నిలబడటానికి ఈ కమిటీ కృషి చేస్తుందని ఆశిస్తూ, మహిళలకు ఆదర్శంగా నిలబడి పని చేయడానికి ముందుకు వచ్చిన సోదరీమణులను అభినందిస్తూ, వారిని రఘువీర్ సింగ్ మర్యాద పూర్వకంగా శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు పొలగాని సతీష్, మేర శ్రీనివాస్, బండి రాజిరెడ్డి, కోడూరు మహేష్, నాడెం శ్రీధర్, సాంబారి ఆంజనేయులు, సిరిపురం సత్యం, జీవన జ్యోతి కమిటీ అధ్యక్షులు నీలమ్మ, ఉపాధ్యక్షులు మల్లెత్తుల పద్మ, కార్యదర్శి మల్లెత్తుల స్నేహ, సహ కార్యదర్శి పొలగాని రజిత, కోశాదికారి దాడి పద్మ, సభ్యులు మారం కొంరవ్వ, జగన్నాథం మల్లమ్మ, సుల్తాన్ పోచమ్మ, ఆవుల లక్ష్మి, ఆవుల యశోద, ఎం.డి రజియ, సలీమా, మల్లెత్తుల లక్ష్మి, పొలగాని హేమలత, పులగాని తేజ తో పాటు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రామగుండం ఏరియా వన్ లో క్వార్టర్ కౌన్సిలింగ్

చట్టం రామగుండం : రామగుండం రీజియన్ లో విధులు నిర్వహిస్తున్న క్యాటగిరి వన్ నుండి క్యాటగిరి సిక్స్ ఉద్యోగులకు క్వార్టర్ కౌన్సిలింగ్ ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్.జి.వన్ యస్.ఓ.టు జిఎం ఆంజనేయ ప్రసాద్ హాజరయి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ క్వార్టర్ కౌన్సిలింగ్ లో డి, టి2, ఎం.డి, ఎస్.టి.2 టైప్ క్వార్టర్ లకు కౌన్సిలింగ్ నిర్వహించటం జరిగింది. ఇట్టి క్వార్టర్ లను అర్హత, గ్రేడ్, పదవిని బట్టి క్వార్టర్ లను ఇవ్వటం జరిగింది. మెత్తం 327 క్వార్టర్ లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇట్టి కౌన్సిలింగ్ లో 205 మంది ఉద్యోగులు హాజరు అవగా 48 క్వార్టర్ లను ఉద్యోగులకు కేటాయించారు. ఇట్టి క్వార్టర్ కౌన్సిలింగ్ కు అధిక సంఖ్యలో ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని వారికి కేటాయించిన క్వార్టర్ల పట్ల సంతృప్తి ని వ్యక్త పరిచారు. ఇట్టి క్వార్టర్ కౌన్సిలింగ్ ను పూర్తి పారదర్శకంగా అధికారుల సమక్షం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోశం, ఏరియా సెక్యూరిటి అధికారి వీరా రెడ్డి, సీనియర్ పిఒ హనుమంత రావు, జిదుల శ్రీనివాస్, సంక్షేమ అధికారి నిహాల్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సాయి నాథ్, సెక్యూరిటీ సిబ్బంది తిరుపతి, అస్లాం పాల్గొన్నారు.

తడ్కల్‌లో పామ్ ఆయిల్ సాగుపై అవగాహన సదస్సు

చట్టం నారాయణఖేడ్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలంలోని తడ్కల్ రైతు వేదికలో పామ్ ఆయిల్ తోటల పెంపకం, సాగు విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హరీష్ పవర్ మాట్లాడుతూ, పామ్ ఆయిల్ తక్కువ పెట్టుబడితో ఎక్కువకాలం లాభసాటిగా ఉండే పంటగా పేర్కొన్నారు. నల్ల రెగడి, ఎర్ర రెగడి వంటి నీటి వసతులు ఉన్న భూములు పామ్ ఆయిల్ సాగుకు అనుకూలమని తెలిపారు. ఒక్కసారి నాటిన చెట్లు 25 సంవత్సరాల పాటు కాపు కాస్తాయని వివరించారు. అంతర పంటలతో కూడిన సాగు నిర్వహించవచ్చని తెలిపారు. ప్రభుత్వం అందించే సబ్సిడీతో రైతులకు తక్కువ ఖర్చుతో సాగు చేపట్టే అవకాశం ఉన్నదని చెప్పారు. అనంతరం గోద్రెజ్ కంపెనీ ప్రతినిధులు పామ్ ఆయిల్ సాగు విధానాలు, నిర్వహణ ఖర్చులు, లాభాలపై సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు హన్మండ్లు, భార్గవ్, నాగేందర్, గోద్రెజ్ క